తీన్మార్
తెలుగు దినపత్రిక

అదానీ బాగోతంపై నోరు విప్పరేం...

మోడీ అంటే అదానీ – అదానీ అంటే మోడీ అన్న వాతావరణం దేశంలో ఉన్నమాట వాస్తవం. మోడీ సర్కార్ విధానాలను విమర్శించటం దేశద్రోహం అని చిత్రించినట్లుగానే ఇప్పుడు అదానీ కంపెనీ గురించి ఏదైనా ప్రతికూల అంశాలను చెబితే దాన్ని కూడా దేశద్రోహం అనే స్థితికి వెళ్లారు. మన వారు ధనికులు కావటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని నిందిస్తున్నారు. అదానీ కంపెనీ ఆర్థిక విభాగ అధిపతి జగుషిందర్ సింగ్ మరో అడుగుకు ముందుకేసి హిండెన్ బర్గ్ నివేదికను బ్రిటీష్ వారి జలియన్‌వాలాబాగ్ మారణకాండతో పోల్చారు. "విదేశీయులు చెప్పింది నమ్ముతారు తప్ప భారతీయులు చెప్పింది నమ్మరు " అదానీ షేర్ల కుంభకోణాన్ని అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ బట్టబయలు చేయడంపై స్వయం ప్రకటిత " దేశభక్తులు వీరావేశంతో అన్నమాటలివి. ఆత్మనిర్భర్ భారత్ పేరుతో ప్రకటించిన భరోసా, రాయితీల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయటంతో 2022లో ప్రపంచ స్టాక్‌మార్కెట్లో మన వాటాల విలువ 3.6శాతం పెరిగింది. ఇది ఎవరో విదేశీయులో మరొకరో చెప్పిన మాటలను బట్టి కాదు పక్కా భారతీయులు చెప్పిందాన్ని నమ్మబట్టే. కానీ తాజాగా ఒక విదేశీ కంపెనీ చెప్పిన అంశాలతో స్టాక్ మార్కెట్‌లో ఆ షేర్ల విలువ ఒక్కసారిగా 3.1శాతం (3.2లక్షల కోట్ల డాలర్లు) తగ్గింది. అబ్బే, అక్రమాలేం జరగలేదని పక్కా భారతీయుడు అదానీ జాతీయ జెండాను ఎగురవేసి 413 పేజీల వివరణ ఇచ్చినా మార్కెట్లో అతని కంపెనీల షేర్ల పతనం ఆగలేదు. గుజరాత్ మారణకాండ విషయంలోనూ అంతే. ఈ కుహనా దేశభక్తులు చెప్పినదాన్ని జనం విశ్వసించడం లేదు, బిబిసి చెప్పినదాన్ని విశ్వసిస్తున్నారు. నాడు జరిగిన ఉదంతాలపై బ్రిటీష్ రాయబారి తమ దేశానికి నివేదించిన అంశాలను బిబిసి వెల్లడించింది. విశ్వహిందూపరిషత్ వంటి సంస్థల పాత్ర గురించి అది తెలియజేసింది. చేతిలో అధికారం ఉంది కదా అని నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో ఆ డాక్యుమెంటరీని కనిపించకుండా చేసింది. అయినా, అవి బయటకు తన్నుకొస్తూనే ఉన్నాయి. ప్రపంచంలోని పలు దేశాలు, చివరికి మన దేశానికి సంబంధించి అనేక అంశాల మీద సమాచారం కోసం బిబిసి రేడియో మీదనే ఆధారపడిన రోజులు దేశంలో ఉన్నాయి. 1975లో అత్యవసర పరిస్థితి ప్రకటన అనేక మంది ముందుగా దాని ద్వారానే తెలుసుకున్నారు. మన ప్రభుత్వ, ప్రయివేటు మీడియా సంస్థలు పాలకులకు బాకాలుగా మారిన స్థితిలో నిజాల కోసం పరితపించిన జనాలు విదేశీ మీడియా కోసం ఎదురు చూస్తున్నారు.. మన దూరదర్శన్ కన్నా బిబిసి అనేక రెట్లు విశ్వసనీయమైనదని ఓ ఎన్నికల ప్రచార సభలో సాక్షాత్తు మోడీయే అన్న విషయం మరచిపోరాదు.మోడీ అంటే అదానీ – అదానీ అంటే మోడీ అన్న వాతావరణం దేశంలో ఉన్నమాట వాస్తవం. మోడీ సర్కార్ విధానాలను విమర్శించటం దేశద్రోహం అని చిత్రించినట్లుగానే ఇప్పుడు అదానీ కంపెనీ గురించి ఏదైనా ప్రతికూల అంశాలను చెబితే దాన్ని కూడా దేశద్రోహం అనే స్థితికి వెళ్లారు. మన వారు ధనికులు కావటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని నిందిస్తున్నారు. అదానీ కంపెనీ ఆర్థిక విభాగ అధిపతి జగుషిందర్ సింగ్ మరో అడుగుకు ముందుకేసి హిండెన్ బర్గ్ నివేదికను బ్రిటీష్ వారి జలియన్‌వాలాబాగ్ మారణకాండతో పోల్చారు. దేశం మీద, దాని సంస్థల మీద పథకం ప్రకారం జరిపిన దాడి అన్నారు. జనవరి 24న హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడైంది. తరువాత స్టాక్ మార్కెట్లో అదానీ కంపెనీల వాటా ధరల పతనానికి దారితీసింది. రాచపీనుగ ఒంటరిగా పోదన్నట్లు అదానీ షేర్ల పతనం మిగతా కంపెనీల షేర్ల పైనా పడింది. కొన్ని లక్షల కోట్ల మేరకు వాటాదార్ల సంపద ఆవిరైంది. సోమవారం నాడు రాయిటర్ వార్తా సంస్థ ఇచ్చిన కథనం మేరకు 65బిలియన్ డాలర్ల సంపద హరీమంది. ప్రతి పైసాకు జవాబుదారీగా ఉంటానని చెప్పిన చౌకీదార్ ప్రధాని నరేంద్రమోడీ ఇంతవరకు దీని మీద ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇంత పెద్ద కుంభకోణం మీద జనాలకు ఏదో ఒకటి చెప్పాలా లేదా ? నిజంగా అదానీ కంపెనీల నిజాయితీ మీద అంత నమ్మకం ఉంటే అవి ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని ప్రకటించి అనుమానాలకు తెరదించాలి, మోడీ మౌనానికి అర్థం ఏమిటి ?మన్మోహన్ సింగ్‌ను మౌన ముని అంటూ ఎద్దేవా చేసిన వారు మోడీ మూగనోముపై మాట్లాడరేం ? 2014లో అదానీ సంపదల విలువ 8 బిలియన్ డాలర్లు కాగా 2022లో అది 137బి.డాలర్లకు (1,600శాతం) పెరిగింది. ఈ వాస్తవాన్ని కాదనగలరా ? మిగతా కంపెనీలకు లేని ఈ అసాధారణ పెరుగుదల అదానీకి ఎలా వచ్చింది ? ఏదైనా మంత్రదండం ఉందా ? వందల సంవత్సరాలుగా పారిశ్రామికవేత్తలుగా ఉన్న టాటా, బిర్లా, తరువాత వచ్చిన అంబానీ కంపెనీలకు రాని లాభాలు అదానీకి ఎలా వచ్చినట్లు ? క్రోనీ కేపిటలిజానికి ఇదొక నిలువెత్తు సాక్ష్యం.హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాల్లో అదానీ గ్రూపు రుణాల గురించి మాత్రమే కాదు అదొకటి మాత్రమే. పన్ను స్వర్గాలతో సంబంధాలు పెట్టుకొని ఎగవేసినట్లు కూడా ఆరోపించింది. రుణ ఎగవేతదార్ల జాబితాలో అదానీ ఉన్నట్లు ఎవరూ చెప్పటం లేదు, అలాంటి ప్రమాదం ఉందని మాత్రమే అంటున్నారు.2015లోనే క్రెడిట్ సూసీ తన నివేదికలో తీవ్ర రుణ వత్తిడిని ఎదుర్కొంటున్న పది సంస్థలలో అదానీ గ్రూపు ఒకటని పేర్కొన్నది. తాజాగా అమ్మకానికి పెట్టిన ఎఫ్‌పిఓ వాటాలతో వచ్చిన సొమ్మును కొత్త పెట్టుబడి కోసం గాక ఇప్పటికే ఉన్న కంపెనీల అప్పులు తీర్చేందుకు అన్నది తెలిసిందే. బమ్మిని తిమ్మిని చేసి లేని విలువను సృష్టించి మోసానికి పాల్పడిన సత్యం కంపెనీ మాదిరి అదానీ చేసినట్లు చెప్పింది, దాని గురించి చెప్పకుండా రుణాల చుట్టూ తిప్పుతున్నారు. ఎల్ఐసి పెట్టిన పెట్టుబడుల కంటే ఇప్పటికీ విలువ ఎక్కువే ఉన్నదని, నష్టం లేదు కదా అని లెక్కలు చెబుతూ పక్కదారి పట్టించేందుకు చూస్తున్నారు. ఎల్ఐసి కొనుగోలు చేసిందంటే కంపెనీ విశ్వసనీయత కలిగినదని మదుపుదార్లు విశ్వసిస్తారు. అందుకోసమే కేంద్ర ప్రభుత్వ పెద్దలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టించి ఉంటారన్నది ఒక అభిప్రాయం. అదానీ కంపెనీలకు ఎస్‌బిఐ రుణాలు ఇవ్వటం, ఎల్ఐసి పెద్ద మొత్తంలో వాటాలు కొనటం వెనుక బిజెపి పెద్దల హస్తం ఉందన్న విమర్శలున్నాయి. అసలు వీరి సమస్య ఏమిటి ? ఆ పని చేస్తే నరేంద్రమోడీకి ఎవరు అడ్డుపడ్డారు ? ఇడి, సిబిఐలను అలాంటి అక్రమాల నిగ్గుతేల్చేందుకు పంపండి. అధికారానికి వచ్చి తొమ్మిదేళ్లు,అరిగిపోయిన రికార్డులను ఎన్ని సంవత్సరాలు ఇంకా వినిపిస్తారు? హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాలకు అదానీ కంపెనీ 413 పేజీలతో సుదీర్ఘ వివరణ ఇచ్చింది.అసలు అంశాలను పక్కన పెట్టిందని, జాతీయతజెండాను కప్పి అక్రమాలను కనపడకుండా చేసేందుకు పూనుకున్నదని హిండెన్‌బర్గ్ స్పందించింది.

కొలను పాకలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

ఆలేరు, సెప్టెంబర్ 26(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని కొలనుపాక లో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి బిజెపి ఆలేరు మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ బిజెపి పార్టీ కి ఒక సిద్ధాంతకర్త, ఏకాత్మత మానవతా సిద్ధాంతన్ని రూపొందించి, ఈరోజు భారతీయ జనతా పార్టీ దేశంలో అధికారంలోకి రావడానికి మరియు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించడానికి ఆనాడు వారు రచించిన సిద్ధాంతం వాళ్ళనే అన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ను ఆదర్శంగా తీసుకొని బిజెపి కార్యకర్తలు, నాయకులు అందరూ ఉత్సాహంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి

మిట్టపల్లి భాస్కర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు అంకం రాజు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు తేరాల శంకర్, అంకిరెడ్డి శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు గడ్డం సందీప్, నేరేళ్ల రాజు, దూడల లక్ష్మణ్, యువ మోర్చ ఆలేరు అసెంబ్లీ కో కన్వీనర్ వాసం కిషోర్, భరత్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయుసి పోరాట ఫలితంగా 137 కోట్ల

కార్మికుల బకాయి వేతన జీవో విడుదల

– వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి

మక్తల్, సెప్టెంబరు 25 (తీన్మార్ న్యూస్): ఏఐటియుసి నారాయణపేట జిల్లా అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వంటలు వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల బకాయి బిల్లులను జీవో నంబర్ 138 , 139 ,141 లను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న జీవో ప్రొసీడింగ్ ఇచ్చిందని, ఇదంతా కూడా ఏఐటియుసి పోరాట ఫలితంగానే ప్రభుత్వంస్పందించి నట్లు ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న తెలిపారు. సోమవారం మక్తల్ లో జరిగిన సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న వేతనాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గతంలో పోరాడి సాధించుకున్న 3 వేల రూపాయల గౌరవ వేతన జీఓ ని అమలు చేయాలని, గత మూడు నెలలుగా ఏఐటియుసి ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ధర్నాలు ఆందోళనలు నిరసనలు చేయగా, ఈనెల 20 వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె బాట పట్టారని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లుల జీవో నంబర్లు 138 , 139 , 141 లను విడుదల చేసిందని కొండన్న తెలిపారు. జీఓ ఆర్టీ నంబరు 138 ప్రకారం ఆగస్టు, సెప్టెంబరు నెలల 1 వ తరగతి నుండి 8 వ తరగతి వరకు కోడి గుడ్ల పెండింగ్ బకాయి బిల్లులు రూపాయలు 17,82,7400 (పదిహేడు కోట్ల , ఎనబై నాలుగు లక్షల, డెబ్బైనాలుగు వేలు) రూపాయలు జీఓ ఆర్ టీ నంబరు 139 ప్రకారం జూలై నెల నుండి బకాయి వేతనాలు 97,56,18000 (తొంబై ఏడు కోట్ల యాభై లక్షల పద్దెనిమిది వేల) రూపాయలు.జీఓ ఆర్టీ నంబరు 141 ప్రకారం 9వ తరగతి 10 వ తరగతిల వంట బకాయి బిల్లులైన రూబీలు 22,02,48000 (ఇరవై రెండు కోట్ల రెండు లక్షల నలభైఎనిమిది వేలు) రూపాయలు, మొత్తం రూ,,లు 137, 41,40000 ,(నూటాముప్పై ఏడు కోట్ల నలభై ఒక్క లక్షల నలభై వేల రూపాయల పెండింగ్ బకాయి బిల్లుల ను జీఓ ఆర్ టీ నంబర్స్ 138,139,141 /22/2023/24/09/2023 లను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ ల ప్రొసీడింగ్ ఇచ్చిందని కొండన్న తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షత, నిర్లక్ష్యం పాటించరాదని ఆయన అన్నారు. నెలల తరబడి అప్పులు చేసి, కిరాణా షాపుల్లో తాళిబొట్లు కుదువబెట్టి పసిపిల్లలకు వంటలు వండి పెడుతుంటే ప్రభుత్వం మాత్రం నెలల తరబడి బిల్లులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టుకుని, మళ్ళీ ధర్నాలు పోరాటాలు చేస్తే తప్ప జీతాలు విడుదల చేయలేని పరిస్థితి ఉందని కొండన్న ఎద్దేవ చేశారు. విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు సైతం 2015 సంవత్సరంలో పెంచిందని ఎనిమిది సంవత్సరాలుగా ఒక్క రూపాయి పెంచకుండా ఇటు కార్మికులకు ఇబ్బంది కలిగిస్తూ, అటు విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించలేని విషయాన్ని ప్రభుత్వం గుర్తెరగాలని కొండన్న హితవు పలికారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ మెనూచార్జీలను పెంచాలనిఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కార్మిక పోరాటానికి స్పందించి బకాయి వేతన బిల్లుల విడుదలకు జీవో ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు, భవిష్యత్తులోనైనా ప్రతినెలా బిల్లులు, గౌరవేతనం చెల్లించాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు,ఈఎస్ఐ హెల్త్ కార్డులు , ప్రమాదవ శాత్తు 10 లక్షల మరణ బీమా తదితర రాజ్యాంగ హక్కులను అమలు చేయాలని, అంతవరకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయల కనీస వేతనం అందివ్వాలని కొండన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో ఏఐటియుసి జిల్లా నాయకులు వెంకటేష్, నర్సిములు, మధ్యాహ్న భోజన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18000/- ఇవ్వాలి

– సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ డిమాండ్

మక్తల్, సెప్టెంబరు 25(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె పిలుపులో భాగంగా మక్తల్ మండలంలోని ఆశలు పాల్గొని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకుదేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70000 మంది ఆశలు పనిచేస్తా ఉన్నారు పరితోషకం పేరుతో పని చేస్తున్నారు.

ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలి,ఆశలకు పిఎఫ్, ఈఎస్ఐ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలి. ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఆశలకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. ఆశలకు దాన సంస్కరణ కోసం 50,000 ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి, చేయిస్తూ శ్రమ దోపిడి గురిచేస్తూ అదన పనులు ఆపాలి. చనిపోయిన వాళ్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఇందిరా, అనిత, యశోద, అమీనా బేగం, గోవిందమ్మ, సుజాత, అనురాధ, లక్ష్మి, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీగా కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్లిన తుమ్మల

– ఆయనతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
– మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాజీ మంత్రి సంబాని
– వందల బైక్, కార్లతో ర్యాలీ

పాలేరు, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మొదటి సారి ఖమ్మం వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలం తుమ్మల నివాసం నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. దారి పొడవునా వందల బైక్ కార్లతో ర్యాలీ నిర్వహించారు. ఇప్పటికే ఒకసారి బల నిరూపణ చేసిన తుమ్మల మరో మారు కూడా అలాగే కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్ళడం విశేషం ప్రచారం రథంపై తుమ్మల, భట్టి, సంబానీ తో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం మొదటి సారి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి అడుగు పెట్టారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న తుమ్మల అభిమానులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అయితే ర్యాలీతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ వచ్చినట్టే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత మూడు రోజుల క్రితమే ఆయన అనుచరులు కూడా బీఆర్ఎస్ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఇప్పటికే పాలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల పేరు దాదాపు ఖరారు అయినట్టే అంటున్నారు. పాలేరు నుండి పోటీలో ఉండడం కూడా ఖాయంగా కనిపిస్తుంది.

కార్యకర్తలకు బోజనాలు ఏర్పాటు..ర్యాలీ కి వస్తున్న తుమ్మల అభిమానులకు, అనుచరులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తుమ్మల నివాసం వద్ద బోజన ఏర్పాట్లు చేశారు. వచ్చిన వారికి ఇబ్బందులు లేకుండా మంచినీటి సౌకర్యం కలిపించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు కూడా కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. అనంతరం వచ్చిన కార్యకర్తలతో ఫొటోస్ దిగి ఉత్సాహంగా కనిపించారు.

గణనాథుడికి కుంకుమార్చన

ఆలేరు, సెప్టెంబర్ 26(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని కొలనుపాక లో జైన మందిరం సమీపంలో గల గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద 15 మంది మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమృతం అనసూర్య, కలమ్మ, చంద్రకళ, ఒగ్గు లక్ష్మీనరసింహ, సంధ్య, ఐల అండాలు, మధూరి, హేమలత, దూడల పోచమ్మ, సుజాత, రేవతి, సారిక, ఐల మమత, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

– బిఆర్ఎస్ యువ నాయకులు పాపకారి లక్ష్మీకాంత్ రెడ్డి

ఆలేరు, సెప్టెంబర్ 26(తీన్మార్ న్యూస్): ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ యువ నాయకులు పాపకారి లక్ష్మీ కాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాకలో బొడ్రాయి దగ్గర ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నీల మునిరాజు, రేగు మల్లేశం, అమ్మగారి క్రాంతి, నోముల ప్రభాకర్, పారుపల్లి లవన్ కుమార్ రెడ్డి, అన్వర్, తదితరులున్నారు.

పలు వినాయక మండపాలను సందర్శించిన బిజెపి నాయకులు



– దేవరకొండ నియోజకవర్గ సీనియర్ నాయకురాలు, మీర్పేట్ కార్పొరేటర్ నీల రవినాయక్

దేవరకొండ, సెప్టెంబర్ 26(తీన్మార్ న్యూస్): పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి పలు పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొన్న నీల రవినాయక్ ముత్యాలమ్మ బజారులోని పలు వినాయక మండపాలను దర్శించుకుంటూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే యూత్ ఆధ్వర్యంలో షాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుండాల అంజయ్య, దేవరకొండ పట్టణ బీజేపీ సీనియర్ నాయకులు నీల రవి, వద్దిరెడ్డి మల్లారెడ్డి, రామావత్ కృష్ణ, మూతలమ్మ బజార్ యూత్ సభ్యులు తదితులు పాల్గొన్నారు.

సునీత మహేందర్ రెడ్డి వైపే రాజ పుత్రులు

రాజాపేట, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): సీఎం కేసీఆర్ ఆలేరు అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా మూడోసారి ప్రకటించిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డికే పూర్తి మద్దతు అందిస్తున్నామని ఆదివారం మండలంలోని జాలాలో క్షత్రియ, రాజపుత్ర వంశీయులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఫ్లెక్సీ తో ప్రదర్శన నిర్వహించారు ఆలేరు అభివృద్ధి ప్రదాతకు భారీ మెజార్టీతో గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ రాజపుత్ర వంశీయులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

పెబ్బేరు, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం ఎస్సి రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ సాధనకై నవంబర్ 4 న జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మేసెఫ్ నాయకులు కోరారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరశురాముడు మాదిగ, దేవని మహేష్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం రోజు పెబ్బేరు మండల కేంద్రంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో మాదిగ విద్యార్థిని విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 4న మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. వారు మాట్లాడుతూ వర్గీకరణ ఆశయ సాధనలో అంతిమ పోరాటానికి సిద్ధంకావాలని, ప్రతి కళాశాల నుండి హాస్టల్ నుండి మాదిగ మరియు విద్యార్థులు తరలి రావాలని, బిజెపి ప్రభుత్వం ఎన్నో ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాటలు చెప్తున్నారే గానీ చేతల్లో చిత్తశద్ధి చూపడం లేదని అన్నారు. పది యేళ్లు దేశంలో సంపూర్ణ మెజారిటీతో అధికారం కలిగి ఉండి కూడా వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో పెట్టకపోవడం దారుణమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీజేపీ ని మాదిగలతో పాటు ఇతర కులాల ప్రజలూ నమ్మరు అని అన్నారు. కనుక తక్షణమే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కీలక సమయంలో ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. మాదిగల పక్షాన నిలబడి కేంద్ర ప్రభుత్వం మీద ఎస్సీ వర్గీకరణ కోసం ఒత్తిడీ తేవడంలో కాంగ్రెస్

పార్టీ విఫలమైందని అన్నారు.

ఇకనైనాకాంగ్రెస్ తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఆగస్టు చివరి వారంలో ఛలో హైదరాబాద్ పేరుతోలక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని, మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోఎమ్మెస్ఎఫ్ కాలేజ్ కమిటీ అధ్యక్షులు మళ్ళీకార్జున మాదిగ, శిరీష మాదిగ, ఉపాధ్యక్షులు అనిల్ మాదిగ, ప్రదీప్ మాదిగ, అధికారప్రతినిధి శివ మాదిగ, మెగాన మాదిగ, ప్రధానకార్యదర్శి అనిత మాదిగ, అనిత మాదిగ, శివశంకర్ మాదిగ, కార్యదర్శిఎం.రాజేష్ మాదిగ, అక్షయ్ మాదిగ, కోశాధికారి భవాని మాదిగ, ఎం.రాజు మాదిగ, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక

రాజాపేట, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ ఉమ్మడి నల్లగొండ డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో రాజాపేట మండలం, కుర్రారం గ్రామ మహిళలు, యువకులు వివిధ పార్టీల కార్యకర్తలు 100 మందికి పైగా మహేందర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికిమహేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఆలేరులో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, విజిలెన్స్ కమిటీ బోర్డు మెంబర్ సందిల భాస్కర్ గౌడ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు రేకులపల్లి మల్లారెడ్డి, నియోజవర్గ యువజన అధ్యక్షులు గడ్డమీది రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు కటకం స్వామి, ప్రధాన కార్యదర్శి డొంకెన మహేందర్ గౌడ్, ఎర్రగోగుల రాజు, బసవయ్య, నాయకులు గంధమల్ల సురేష్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవా.. దైవ సేవా!

- నిత్యం సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యే కందాళ
- వినాయక మండపాలకు విరాళాలు
- ప్రజలతో మమేకం అవుతున్న కందాళ కుటుంబం

పాలేరు, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): ఇన్నాళ్లు ప్రజాసేవలో ఉన్న కందాళ ఇప్పుడు దైవ సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు చేరువవుతున్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం కమిటీలకు రూ.10,000/- రూపాయలు సహాయంగా అందిస్తున్నారు. ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాల్లో పర్యటించి గణేష్ విగ్రహాలు వద్ద ప్రత్యేక పూజలు చేసి సహాయం అందిస్తూ వస్తున్నారు. అయితే ఒక పక్క మృతుల కుటుంబాలకు పరామర్శలు, ఆర్థిక సహాయం అందిస్తూనే మరోపక్క దైవ సేవా కార్యక్రమాలు చేపట్టడం విశేషం. ఈ కార్యక్రమల్లో కుటుంబ సభ్యులు కందాళ సతీమణి విజయమ్మ ,పెద్ద కూతురు దీప్తిలు కూడా పాల్గొంటున్నారు. ముగ్గురు కూడా నియోజకవర్గంలో తల ఒక మండలంలో ముమ్మరంగా కార్యక్రమాలను సాగిస్తున్నారు. ఈ కార్యక్రమలలో కందాల కుటుంబ సభ్యులు ప్రజలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు మరింత చేరువవుతున్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో పాలేరు బి ఆర్ ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కందాళ పేరు ను ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో గెలుపే లక్ష్యంగా చేసుకుని పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో గట్టి పోటీ ఉన్ననుండంతో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తూ వస్తున్నారు. వారి వెంట బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కూడా పాల్గొంటూ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పేదల మనిషిగా ప్రెసెంట్ చేస్తున్నారు.

ప్రభుత్వం అసమర్థత వల్లే గ్రూప్1 పరీక్ష రద్దు

- టిఎస్పిఎస్సీ చైర్మన్ ను తొలగించాలని డివైఎఫ్ఐ ఆందోళన

హనుమకొండ, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో హనుమకొండ అశోక జంక్షన్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దోగ్గెల తిరుపతి మాట్లాడారు. ప్రభుత్వము, టీఎస్ పిఎస్సీ బోర్డు నిర్లక్ష్యం వల్లే నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయరని, పరీక్ష నిర్వహించాలేని చాతగాని వారిని, పదవి నుంచి తొలగించాలని, నష్టపోయిన అభ్యర్థులకు లక్ష రూపాయలు పరిహారం అందించాలని, డిమాండ్ చేశారు. ఒకసారి పేపరు లీకేజ్ వల్ల మరోసారి పరీక్ష రాయవలసి వచ్చిందని, మరోసారి నిర్వహించిన పరీక్షల్లో 2,33,248 చూపి, అదనంగా 254 ఓఎంఆర్ షీట్స్ ఎలా వచ్చాయని, పరీక్ష నిర్వహణ పట్ల,నిబంధనలు పాటించకపోవడం వల్లే హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని, ప్రతి పరీక్ష హాల్ టికెట్ బయోమెట్రిక్ విధానాన్ని పాటించినప్పుడు, ఇలాంటి లోపాలు ఎందుకు జరిగాయని,మొదటిసారి పేపరు లీకేజీ అయినా కూడా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని, మళ్లీ పరీక్షల పట్ల అనుమానాలు వ్యక్తమైన చైర్మన్ తగిన జాగ్రత్తలు తీసుకోలేదని, నిరుద్యోగులకు భరోసా కల్పించే విధంగా పరీక్ష

నిర్వహించలేదని, పదేళ్ల తర్వాత వచ్చిన ఒకే గ్రూప్ 1 పరీక్షకు మళ్లీ, మళ్లీ పరీక్ష నిర్వహించడం వల్ల చాలామంది నిరుద్యోగులు సమయమును, డబ్బులు వెచ్చించిన వృధా అయిపోయిందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, టిఎస్ పిఎస్సి ని ప్రక్షాళన చేయాలని, ప్రస్తుతం కేసులో ఉన్న వారిని తొలగించాలని, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలు నష్టపోకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని, రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులకు ప్రభుత్వము, టీఎస్ పిఎస్సీ భరోసా కల్పించాలని కోరారు. పరీక్ష రద్దుకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని, డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు శివరాత్రి కర్ణాకర్, సముద్రాల అనిల్, మాదాసి రాజు, అనంతగిరి దేవేందర్, లింగాల ప్రణయ్, నోముల అరవింద్ లు పాల్గొన్నారు.

బీఎస్పీ అధికారంలోకి వస్తే అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను పర్మినెంట్ చేస్తాం...

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

కనీస వేతనం చెల్లించాలని డిమాండ్

బెజ్జూర్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): అంగన్వాడి ఉద్యోగులు, ఆశా వర్కర్ల డిమాండ్లను ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, టీచర్లకు రూ.10 లక్షలు,మినీ టీచర్లకురూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యాలయానికి రాకుండానే నెలకు రూ.3,36,000 జీతం తీసుకుంటున్నారు కానీ అంగన్వాడీ, ఆశా వర్కర్లకు మాత్రం కనీస వేతనం చెల్లించడం లేదని విమర్శించారు. ప్రభుత్వం సూచించే అన్ని పనులు చేపడుతున్నా,వీరికి న్యాయం జరగడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా

15 రోజులుగా అంగన్వాడీ, ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్నా కేసీఆర్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం అంగన్వాడీ, ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగుల డిమాండ్లను కేసీఆర్ పరిష్కరించని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో బెజ్జూర్ మండల అధ్యక్షుడు ఆత్రం సాయి, మహిళా అధ్యక్షురాలుఎనుక అమృత, మాజీ సర్పంచ్ ఎల్కరి రమేష్, మాజీ ఎంపిటిసి సారయ్య,రాజలింగు, సూర్ల ఇస్తరి, పోచం, సల్మాన్, రాకేష్, ఖాజా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి మహిళా సంఘాలు చొరవ చూపాలి

మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామలింగం

జవహర్ నగర్, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్ ప్రతినిధి): మున్సిపల్ పరిధిలో మహిళ డ్వాక్రా భవనం నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ ను నిషేధించాలని చిన్న చిన్న ఫంక్షన్లలో కూడా ప్లాస్టిక్ ని విపరీతంగా వాడుతున్నారని దానివల్ల మానవాళి మనుగడకే ప్రమాదకరమని, ప్లాస్టిక్ ని నివారించాలని ఉద్దేశంతో జవహర్ నగర్ లోని మహిళ స్వయం సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకులు ఏర్పాటుచేసి వివాహాలకు, పుట్టినరోజు వేడుకలకు చిన్న చిన్న ఫంక్షన్లకు వంట చేయడానికి, వడ్డించడానికి ప్లాస్టిక్ బదులు స్టైన్ లెస్ స్టీల్ పాత్రలను వాడాలని, ఒక టెంట్ హౌస్ తరహాలో ఈ స్టీల్ బ్యాంకులు పనిచేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామలింగం చెప్పారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఈ స్టీల్ బ్యాంకులో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కావ్య,టిఎల్ఎఫ్ ఓబీలు శోభా రెడ్డి, రజిత, మెప్మా సీఓ భార్గవి మరియు ఆర్పీలు, మహిళా సంఘాలు పాల్గొన్నాయి.

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్

ములుగు, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్ నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (41) దరఖాస్తులు రాగా, అందులో (11) రెవెన్యూ, (4) గృహలక్ష్మి, (4) పెన్షన్, (22) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి ప్రజావాణి

వరకు దరఖాస్తు దారుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

మట్టి వినాయకులను మనసారా పూజిద్దాం

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): హనుమకొండలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గణపతి నవరాత్రుల సందర్భంగా గణేష్ మండపం దగ్గర హెూమం మరియు భజన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ దంపతులు హాజరై హెూమంలో పాల్గొన్నారు. అలాగే మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని

అన్నారు. మట్టి వినాయకులను చెరువులో నిమజ్జనం చేసినప్పుడు ఎటువంటి హాని జరగదని అన్నారు. మారుతున్న కాలానికి అనుకూలంగా విభిన్న రంగులు, విభిన్న కళాకృతులతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ద్వారా ఏర్పాటుచేసిన విగ్రహాలను పూజిస్తున్నారని వాటిని చెరువులో నిమజ్జనం చేసినప్పుడు వాటి వల్ల అనేక జీవులు చనిపోతున్నాయని తద్వారా పర్యావరణం కాలుష్యం అవుతుందని అన్నారు. అందుకే మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు సూచించారు. వాడ వాడలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

తల్లులకు పోషకాహారం, గర్భిణులకు శ్రీమంతాలు కార్యక్రమం

- రాష్ట్ర గిరిజన స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

ములుగు, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): పోషణమాస ఉత్సవాలలో రక్త హీనతతో బాధ పడుతున్న గర్భిణిలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులను గుర్తించి పోషకాహారం పంపిణీ చేయాలని రాష్ట్ర గిరిజన స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో పోషణ మాస సందర్భంగా ఏర్పాట చేసిన 6 స్టాల్ లను

రాష్ట్ర గిరిజన స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపి కవితతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గర్భిణులకు శ్రీమంతాలు, అలాగే పిల్ల తల్లులకు పోషకాహారం పంపిణీ చేశారు. మహిళలు ఏఏ వయసుల్లో ఏ ఏ పోషకాహారాలు తీసుకోవాలి, కౌమార దశలో ఏ పోషకాహారం తీసుకోవాలి, గర్భిణిగా ఉన్నప్పుడు ఏ పోషకాహారం తీసుకోవాలి మరియు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రసవానంతరం ఎటువంటి ఆహారం తీసుకోవాలి అలాగే తల్లిపాల ప్రత్యేకతను మంత్రి తెలియజేశారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

- సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

వెంకటాపూర్, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): నిరుపేద మృతుడి కుటుంబానికి సాయం అందించిన సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన గడ్డం ఎల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా సోమవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు, అతడి మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

భావి తరాల భవిష్యత్ కు బాటలు వేస్తున్నాం

- పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి చెందుతుంది
- సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్
- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): ఖిల్లాఘనపురం మండలంలోని పలు గ్రామ అభివృద్ధి పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో వలసలు పోయిన రైతులు, నేడు తెలంగాణ వచ్చిన తర్వాత సొంత ఊర్లోనే వ్యవసాయం చేసుకుంటూ ఆనందంగా జీవిస్తున్నారు. పటిష్టమైన ప్రణాళికతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాం, గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నా, పదేళ్లలో దేశానికి ఆదర్శంగా తెలంగాణను నిలబెట్టాం, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రజా సమస్యల కొరకై పుట్టిందే అఖిలపక్ష ఐక్యవేదిక

- ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని నిలబడుతుంది
- ఐక్యవేదికను తొలగించే, అడ్డగించే శక్తి ఎవరికీ లేదు
- అధ్యక్షుడు సతీష్ యాదవ్

వనపర్తి, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): ఐక్యవేదికను ఆదరించిన ప్రజలకూ, అలాగే ప్రజలకు అనుసంధానం చేసిన పత్రికా, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఈరోజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ, రాబోవు ఎమ్మెల్యే ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకుని ఇంతకుముందు ఉన్న అఖిలపక్ష ఐక్యవేదికను పునర్వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షుడైన సతీష్ యాదవ్ అధ్యక్షుడుగానే ఉంటూ, మిగిలిన వారు మెంబర్స్ గా కొనసాగుతారని నిర్ణయం తీసుకున్నారు. కొందరు నాయకులను ఇంతకుముందే పక్కకు పెట్టడం జరిగిందని, మిగిలిన వారితో సహా కొత్తగా వచ్చే నాయకులను ప్రజలను కలిపి కమిటీలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల పిలుపుమేరకు రేపటినుండి మున్సిపాలిటీలోని 33 వార్డు కమిటీలు. దానితోపాటు వార్డు సమస్యలపై పోరాటం మొదలు పెడతామని అవి కూడా ప్రజలు సూచించిన విషయాలపైనే దృష్టి పెడతామని సతీష్ యాదవ్ తెలిపారు. తరువాత మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా 33 వార్డులలో అభివృద్ధి, కావలసిన పనులు, జరిగిన అవినీతిని బయట పెట్టడం జరుగుతుందని అఖిలపక్ష ఐక్యవేదిక తీర్మానం చేసిందని, అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు. ఐక్యవేదికపై ప్రజలకు ఉన్న అభిమానం, నమ్మకాన్ని ఇలాగే కొనసాగిస్తామని, కమిటీలలో ఉత్సవమున్న మహిళలు కూడా తీసుకుంటున్నామని, ముఖ్యంగా అన్ని వర్గాల వారికి సమతుల్యం పాటించేలా కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొండన్న, ప్రేమ్, సతీష్, రమేష్ తో పాటు కొత్త వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ, సీఐ, ఎస్ఐ

కూసుమంచి, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల కేంద్రంలోని చోడవరపు కృష్ణారావు కాంప్లెక్స్ ముందు ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, ఎస్ఐ రమేష్ కుమార్ లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు చాట్ల పరశురాం, చౌడవరపు కృష్ణారావు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మందుల నాగరాజు, శంకర్, బాలాజీ, రాంబాబు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -1 రద్దు పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్

ఆలేరు, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): గ్రూప్ -1 పరీక్ష రద్దుకు టిఎస్పిఎస్సి తో పాటు ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. ఆయన ఆలేరు మండల కేంద్రంలోని పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో 2022 అక్టోబర్ 3 న టిఎస్పిఎస్సి గ్రూప్-1 పరీక్ష నిర్వహించిందని, కానీ పేపర్ లీకేజీ కారణంగా రద్దయిందని బోర్డు సభ్యులపై చర్యలు తీసుకొని సభ్యులను తొలగించి, నూతన బోర్డు ఏర్పాటు చేసి పరీక్ష నిర్వహించాల్సి ఉండగా పాత బొడ్డుకే మళ్ళీ బాధ్యతలు అప్పగించడం వలన లక్షలాదిమంది నిరుద్యోగుల కన్నీరు కు ఈ ప్రభుత్వం కారణం అయిందని అన్నారు. పేపర్ లీకేజీ పై విచారణ సాగుతుండగానే తిరిగి గత జూన్ 11న పరీక్ష నిర్వహించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో నిర్వహణలో లోపాలు ఉన్నాయని, గ్రూప్-1 పరీక్షను హైకోర్టు రద్దు చేసిందన్నారు. లక్షలాది మంది అభ్యర్థులు సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఉద్యోగాలు వస్తాయని ఆశించిన విద్యార్థులకు యువతకు నిరాశ మిగిలింది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమర్థవంతమైన బోర్డును ఏర్పాటు చేసి పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుల నాగరాజు, ఉపాధ్యక్షులు కంతి విక్రమ్, సభ్యులు కాముని ప్రణయ్, శివ, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీలు సమ్మె విరమించండి

- సమస్యలుంటే ప్రభుత్వం పరిష్కరిస్తుంది
- ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన కోరికలు పరిష్కరించేలా చూస్తాను
- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దేశంలో అంగన్ వాడీలకు అత్యధిక జీతాలు ఇస్తున్నా రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమే, అంగన్‌వాడీ టీచర్లకు నెలకు రూ.13,650/- ,మినీ అంగన్ వాడీ టీచర్లు, ఆయాలకు రూ.7,800/- చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు 50 ఏండ్లలోపు వారికి రూ.2 లక్షల జీవితబీమా, 50 ఏండ్ల నుంచి 65 ఏండ్ల వరకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించే జీవో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఇచ్చింది. అంగన్‌వాడీ కేంద్రాల అద్దెను గ్రామీణ ప్రాంతాల్లో రూ.1000 నుంచి రూ. 2000 పెంచింది. పట్టణాల్లో రూ. 4,000 నుంచి రూ.6 వేలకు, మెట్రోపాలిటన్ సిటీలో రూ.6 వేల నుంచి 8 వేలకు పెంచింది. బీజేపీ అధికారంలోకి రాకముందు అంగన్‌వాడీల వేతనాల్లో కేంద్రం వాటా 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 10 శాతం ఉండేది. మోదీ సర్కార్ ఆ వాటాను 60-40 శాతానికి మార్చినా అదీ సరిగా అమలుచేయటం లేదు. రాష్ట్రంలో పెరిగిన వేతనాల ప్రకారం కేంద్ర వాటా 60 శాతం ఉండాలి కానీ, అంగన్‌వాడి టీచర్ల వేతనాల్లో 19 శాతం, సహాయకుల వేతనాల్లో 17 శాతం మాత్రమే కేంద్రం చెల్లిస్తున్నా,రాష్ట్రప్రభుత్వమే ఆ మొత్తాన్ని భరిస్తుంది. 2014లో అంగన్‌వాడీ టీచర్ల వేతనాల్లో రాష్ట్రం ప్రభుత్వం వాటా రూ.1500 ఉంటే, అది ప్రస్తుతం 10,950 ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 30 శాతం పీఆర్‌సీని అంగన్‌వాడీలకు వర్తింపజేసిన ముఖ్యమంత్రి కేసీఆర్. మీ న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళి వాటినివెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని మీరు సమ్మె విరమించి విధుల్లో చేరాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు.

విజ్ఞనాధుడిని దర్శించుకున్న చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జి మేడిపల్లి సత్యం

చొప్పదండి, సెప్టెంబర్ 25 (తీన్మార్‌న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండల పరిధిలోని 14వ వార్డ్ నందు గణేష్ ఉత్సవాల్లో భాగంగా జవాజి శ్రీనివాస్ గీతాంజలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జి మేడిపల్లి సత్యంకి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూజా కార్య క్రమంలో పాల్గొన్న వరసిద్ధి వినాయకున్ని దర్శించుకుని, చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జి మేడిపల్లి సత్యం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పేద ప్రజల కల సహకారం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవెని తిరుపతి సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ గ్రామ శాఖ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రేమ్ సాగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ కుమార్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- రూ.4.27 కోట్ల పనులకు శ్రీకారం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలోని తట్టిఅన్నారం, కుంట్లూర్ లో పర్యటించి 4కోట్ల 27లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని, గ్రామ పంచాయతీల, మున్సిపాలిటీ ల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. ఇతర పార్టీ నాయకులు కూడా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన అందరికీ దక్కేలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో తెలంగాణ అన్ని అంశాల్లోనూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నదన్నారు. గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని, ప్రజల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అసత్యపు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాలను తగిన శాస్తి ప్రజల చేతుల్లో తప్పదని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘానికి చీఫ్ విప్ తోడ్పాటు

అందరి కోసం ఒక్కరూ ఒక్కరి కోసం అందరూ

హనుమకొండ, సెప్టెంబర్ 25 (తీన్మార్ న్యూస్): సహకార సంఘాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అన్నారు. సహకార రంగాలను బలోపేతం చేయాలి అనుకొని వాటిని బలపేతం చేసే దిశగా పనిచేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ తోడ్పాటుగా వారి వేతనం నుండి 1,16,000 రూపాయలు అందించడం జరిగింది చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అన్నారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికి పోతున్నటు వంటి వారికి భరోసా కల్పించి, ఐక్యత చేయాలని సంకల్పించి, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. కరోనా సమయంలో అన్ని వర్గాల వారికి అండగా ఉన్నానని తెలిపారు. సహకార రంగంలో ఒకరికోసం అందరం అందరికోసం ఒక్కరు అనే నినాదంతో నిరంతరం సహకారంగా బలోపేతం కోసం పనిచేస్తున్నానని అన్నారు. అందరికీ సహకార వేదికలు ఏర్పాటు చేశామని తెలిపారు. రిటైర్డ్ ఎంప్లాయిస్, రిటైర్డ్ లెక్చరర్స్, రిటైర్డ్ టీచర్స్ అందరికీ కమ్యూనిటీ హాల్స్ అని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు రంగంలో ఉన్న కూడా 30 ఏళ్ల అనుబంధంతో మీతో కలిసి పనిచేస్తున్నారని, అన్నగారుల వర్గాల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. మీకు ఏ సమస్య వచ్చినా చిన్న అధికారి నుండి సిపి వరకు అందరితో మాట్లాడుతున్నానని తెలిపారు. పదవుల కోసం పనిచేస్తలేనని, మీతో ఉన్న అనుబంధంతోనే పని చేస్తున్నానని అన్నారు.

142 జి ఓ ను రద్దు చేయాలి

– జిల్లా నేత జయప్రకాశ్ డిమాండ్

గద్వాల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): జి ఓ ఎమ్ ఎస్ నంబర్ 142 రద్దు కు సంబంధించి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ ఆధ్వర్యంలో లొ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శశికళ కు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సిద్ధప్ప కు వినతి పత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నేత జయప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు 142 జి ఓ గొడ్డలి పెట్టులా ఉందన్నారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన చేయాలని, క్షేత్ర స్థాయి నుంచి సమాచారం, సలహాలు సూచనలు తీసుకోకుండా ఇష్టానుసారంగా 142 జి ఓ ను విడుదల చేయడం సరికాదని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఈ 142 జి ఓ రద్దు కొరకు తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు అన్నీ క్యాడర్ లలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వము పై వత్తిడి తెచ్చి 142 కి ఓ రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసులు, వరలక్ష్మి, శ్యామ్ సుందర్, మక్సుద్, శాదిక్, శ్రీనివాసులు, కిరణకుమార్, వెంకటేష్, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

టిఎస్పిఎస్సి బోర్డును రద్దు చేయాలి

– వనపర్తి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
– పేపర్ లికేజ్ కేసును సి.బి.ఐ కి అప్పగించాలి
– బిఎస్పి పార్టీ డిమాండ్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్రవ్యాప్త కార్యక్రమం లో భాగంగా వనపర్తి లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని, టిఎస్పిఎస్సి చైర్మన్ రాజీనామా చేయాలని, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సిబిఐకి అప్పగించాలని, టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితే విచారణ జరిపించాలని, నష్టపోయిన నిరుద్యోగులకు లక్ష రూపాయలు చెల్లించాలని, టిఎస్పిఎస్సి నూతన బోర్డు ఏర్పాటు చేసిన తర్వాతనే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి వనపర్తి జిల్లా అధ్యక్షులు ఘనపురం కృష్ణ, బీఎస్పీ వనపర్తి అసెంబ్లీ ఇన్చార్జ్ నాగనమోని చెన్నరాములు ముదిరాజ్, మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని టీఎస్పీఎస్సీ గ్రూప్ వన్ పరీక్ష పేపర్ లీకేజ్ కు బాధ్యులైన బోర్డును రద్దుచేసి కొత్త బోర్డును ఏర్పాటు చేసిన తర్వాతనే పరీక్షలు నిర్వహించాలని, అప్పటి వరకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకూడదని, ఈ లీకేజీకి బాధ్యత వయస్సు టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని, ఈ కేసును సిబిసిఐడి అప్పగించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, కోరారు అవినీతి కేసీఆర్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మిద్దె మహేష్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గడ్డం మహేష్, అసెంబ్లీ అధ్యక్షులు గట్టుమన్యం, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మండ్ల మైబూస్ బోయ, ప్రధాన కార్యదర్శి గూడెం ఎల్ల స్వామి, అసెంబ్లీ కార్యదర్శి కుంటి మధు, వనపర్తి మండల అధ్యక్షులు దండు రాజు, మండల ప్రధాన కార్యదర్శి గజరాజు, పెద్దమందడి అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, పెబ్బేరు మండల అధ్యక్షుడు రాంబాబు, గోపాల్పేట్ మండల అధ్యక్షుడు వంశీకృష్ణ, మహిళా కన్వీనర్ బండారి సుజాత, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు జయరాముడు, సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్, బివిఎఫ్ జిల్లా కో కన్వీనర్ సుభాష్ చంద్ర ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గ్రూప్ వన్ పరీక్ష రద్దు

– మద్యం నోటిఫికేషన్‌పై ఉన్న శ్రద్ధ ఉద్యోగ నోటిఫికేషన్‌పై లేకపాయే
– కాంగ్రెస్ పార్టీ యాచారం మండలం ప్రధాన కార్యదర్శి కోరె జగదీష్ రావు

యాచారం, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గ్రూప్ వన్ పరీక్ష రద్దు అయింది అని మద్యం నోటిఫికేషన్‌పై ఉన్న శ్రద్ధ ఉద్యోగ నోటిఫికేషన్‌పై లేదు అని కాంగ్రెస్ పార్టీ యాచారం మండలం ప్రధాన కార్యదర్శి కోరె జగదీష్ రావు అన్నారు. రాష్ట్రం ఏర్పడి 9 ఏండ్లు గడుస్తున్న గ్రూప్-1 ను సక్రమంగా నిర్వహించే బాధ్యత ప్రభుత్వానికి లేదని విమర్శించారు. పేపర్ లీకేజీలతో, అస్తవ్యస్త నిర్వహణతో నిరుద్యోగుల జీవితాలతో ఈ ప్రభుత్వం ఆటలాడు కుంటుందని ధ్వజమెత్తారు. టీఎస్పీఎస్సీ బాధ్యతారాహిత్యం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగం కోసం అప్పులు చేసి అష్ట కష్టాలు పడి చదువుతున్న నిరుద్యోగులను అగమ్య గోచర స్థితిలోకి నెట్టివేసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి ఏ మాత్రం బాధ్యత ఉన్న వెంటనే విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, పూర్తిస్థాయిలో టీఎస్పీఎస్సీ ని ప్రక్షాళన చేసి పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మద్యం నోటిఫికేషన్‌పై ఉన్న శ్రద్ధ, ఉద్యోగ నోటిఫికేషన్‌పై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బయోమెట్రిక్ విధానం పెడితే ఖర్చవుతుందని, ప్రభుత్వం కక్కుర్తి పడడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని కోరె జగదీష్ రావు అన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లో పలువురు నియామకం

– పత్రాలు అందజేసిన మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం మండల ఓబీసీ సెల్ చైర్మన్ గా పసుల వినోద్ కుమార్, మున్సిపాలిటీ ఓబీసీ సెల్ చైర్మన్ గా పండాల శ్రీనివాస్ గౌడ్ నియమితులు అయ్యారు. వారికీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్ రెడ్డి రంగారెడ్డి నియామకపు పత్రాలు అందజేసారు. ఈ యొక్క కార్యక్రమం లో నియోజకవర్గ ఓబీసీ సెల్ చైర్మన్ సుబ్బురు పాండు, 9సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎదుళ్ల పాండు రంగారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని బాలరాజ్ గౌడ్, ఆకుల ఆనంద్ కుమార్, కౌన్సిలర్ ఆకుల మమత, సీనియర్ నాయకుడు మంకాల శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మంకాల కరుణాకర్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, సంతోష్, కిరణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా మహేందర్ గౌడ్

ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 25తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా రాజాపేట మండలం, రఘునాథపురం గ్రామానికి చెందిన డొంకెన మహేందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిపి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ యువజన అధ్యక్షులు గడ్డమీది రవీందర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, పల్లె సంతోష్ గౌడ్ లకు నియోజవర్గ బిఆర్ఎస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి గెలుపుకై కష్టపడి పని చేస్తానని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు.

అనుమతి లేకుండా ఇష్టారీతిన బోర్ల తవ్వకాలు

నిర్మల్, : నీటి వనరులు ఉన్న జిల్లాలో మిగులు జలాలు పుష్కలంగా ఉన్నాయని అవసరానికి మించి వాడుతుండటం భవిష్యత్తు ప్రమాదాన్ని సూచిస్తోంది. పొదుపు చర్యలు చేపట్టక.. అను'మతి'లేకుండా ఇష్టారీతిన బోర్ల తవ్వకాలు చేపడ్తున్నారు. సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం.. పరుగెత్తే నీటిని ఆపడానికి అవసరమైన కృషి చేస్తున్నాం.. నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటాం.. వాల్టాచట్టాన్ని అమలు చేస్తున్నామంటూ పాలకులు, అధికారులు ప్రచారం చేస్తున్నా క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. జిల్లాలో 47 శాతం నీటిని వినియోగిస్తుండగా.. 53 శాతం మిగులు జలాలు ఉండటం సంతోషకరమైనా.. రోజురోజుకు వినియోగం పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో ఆర్నెళ్ల నుంచి ఒక్క బోరు తవ్వడానికి అనుమతి తీసుకోకుండా ప్రతి నిత్యం పదుల సంఖ్యలో బోర్ల తవ్వకాలతో పుడమి తల్లడిల్లుతోంది.

విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని కలెక్టర్ కు వినతి

– క్యాంపేయిన్ ఫర్ లర్నింగ్ ఔట్ కమ్స్

భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): దిగజారిన విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని, విద్యా సామర్థ్యాలు అందించడం-ప్రభుత్వ చట్టబద్ధ బాధ్యత గా గుర్తించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యా సామర్థ్యాల ఉద్యమం జిల్లా కో-కన్వీనర్ కొడారి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలలో మొత్తం 290 పాయింట్లకు 100 పాయింట్లతో దేశంలో ఉన్న 748 జిల్లాలకు గాను 697 వ స్థానంలో నిలవడం ఆందోళన కలిగించే విషయం అని ఆయన అన్నారు. సామాజిక వర్గాల వారీగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు ఇంకా ఎక్కువ ఆందోళనకరంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఎస్సీ విద్యార్థులు 28 నుండి 51 శాతం, ఎస్టీ విద్యార్థులు 27 నుండి 43 శాతం, మరియు బీసీ విద్యార్థులు 28 నుండి 48 శాతం మాత్రమే విద్యా సామర్థ్యాలు కలిగి ఉన్నారని ఆయన అన్నారు. నాణ్యమైన విద్య అందించక పోవడం అంటే రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘనగా పరిగణించాలని, నాణ్యమైన విద్యను అందించే గ్యారంటీ ప్రభుత్వం చట్ట బద్ద బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్క రాంబాయి, విద్యా సామర్థ్యాల ఉద్యమం జిల్లా నాయకులు వెల్లంకి పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వనజీవి రామయ్య తో వృక్ష జీవి డాక్టర్ మార్కండేయులు

ఖమ్మం, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య తో డాక్టర్ మార్కండేయులు వారిని ఆదర్శంగా తీసుకొని నేడు ఖమ్మం జిల్లాలోని రెడ్డిపల్లి స్వగ్రామంలో వారిని కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు. రామయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యావత్తు ప్రపంచ పర్యావరణ ని పరిరక్షించ డానికి వృక్షాలు నాటడమే ధ్యేయంగా పనిచేస్తానని, వారితో శబదం చేసుకొని ఇప్పటి వరకు. 50 లక్షల మొక్కలు నాటి వారి యొక్క స్ఫూర్తి ఈ మొక్కలు నాటడానికి అని వారిని కలవడానికి గత కొన్ని సంవత్సరాలుగా వేచి చూస్తూ, నేడు ఆ భాగ్యం కలిగినందుకు ఈ యొక్క వృక్ష సంపద పెంపొందించడానికి తను చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలోని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల జాతీయ కమిషన్ చైర్మన్ రామ్ శెట్టి రామ్మూర్తి నాయుడు, వారితోపాటు తెలంగాణ రాష్ట్ర మెడికల్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీను రాథోడ్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మరియు పర్యావరణ పరిరక్షణ సమితి నాయకులు చిమ్మని రాజు, పులగం వినోద్ కుమార్, తదితరులు, పాల్గొని పర్యావరణ ప్రేమికులను కలిశారు.

బావిలో పడి ఎద్దులు మృతి

ఆలేరు, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): బావిలో పడి ఎద్దులు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని కొలనుపాక మధిర గ్రామమైన రాజానగరంలో చోటు చేసుకుంది. బాధిత రైతు సంపతి వెంకటేశ్వర రాజ్ తెలిపిన వివరాల ప్రకారం తమ ఎద్దులు మేతమేసి బావిలో నీరు తాగడానికి వెళ్లి బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. వాటి విలువ సుమారు లక్ష 30 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని వార్డు సభ్యురాలు సంపతి పద్మావతి ప్రభుత్వాన్ని కోరారు.

అంగన్వాడి సెంటర్లకు నూతన భవనాలు మంజూరు చేయాలి

– జిల్లా కలెక్టర్ కర్ణన్ కి వినతి పత్రం
– అందజేసిన గుర్రపుతండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామవత్ సేవా నాయక్

దేవరకొండ, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్: గుర్రపు తండ గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టపుతండ, పన్ని తండలలో అంగన్వాడి సెంటర్లు మంజూరైన నాటి నుండి నేటి వరకు 15 సంవత్సరాలుగా అద్దె భవనల్లో నడుపుతున్నారు. వీటి వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు సరైన సౌకర్యాలు లేవని వెంటనే అంగన్వాడి సెంటర్లకు నూతన భవనాలు మంజూరు చేయాలని కలెక్టర్ ని కలిసి గుర్రపుతండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామవత్ సేవా నాయక్ అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఘనంగా హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం

తుర్కపల్లి, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): మండలంలోని తిర్మలపూర్ గ్రామములో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ పాండురంగ ఆశ్రం వారీ ఆధ్వర్యంలో శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని తిర్మలపుర్ బాగవత్సేవ కమిటీ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో బాగంగా అన్నప్రసాదం అందజేశారు. ఉదయం 6.00 గం ల నుండి సాయంత్రం 6.00గంల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఇతర గ్రామాల బగవత్సేవా కమిటీ వారు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నతల్లిలా సమానమైన ప్రేమను పంచేది ప్రకృతి మాత్రమే

– చుట్టూ మూడుపాయలు మధ్యలో చేపల వేట
– శ్రీశైలంలో చూడవలసిన ప్రాంతం ఆక్టోపస్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): దట్టమైన నల్లమల్ల అమ్రాబాద్ అడవుల్లో స్వయంభుగా వెలిసిన శ్రీశైల మల్లికార్జున స్వామివారి తోపాటు ఇంకా చూడవలసిన అనేక ప్రదేశాలున్నాయి అందులో ఒక్కటి ఆక్టోపాస్ ఒకటి. ఆక్టోపస్ శ్రీశైలనికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. మూడుపాయలతో కూడిన పాతాళగంగ మధ్యలో చేపల వేట, అక్కడికి వెళ్ళిన వెంటనే మన మనస్సు ప్రకృతి తో విలీనం అయిపోతుంది.

కాలువలు ఇలా.. నీరు పారేదెలా?

కరీంనగర్:ధ్వంసమైన లైనింగ్.. గండ్లతో బలహీనపడిన చిన్నకట్టలు.. కాలువలో మొలిచిన చెట్లు.. నిర్మిత సామర్థ్యంలో కనీసం సగం నీరు ప్రవహించడం ఆయా గ్రామాల పరిధిలో కష్టమవుతోంది. జలవనరులు అధికంగా ఉన్న జిల్లాలో తూములు, అలుగులకు అనుబంధంగా ఏర్పాటైన చిన్ననీటి వనరుల విషయంలో నిధులు లేక నిర్లక్ష్యం కనిపిస్తోంది. అక్కడక్కడ ఉపాధి హామీ పథకంలో పిచ్చిమొక్కలను తొలగించి చిన్నపాటి పనులు జరిపించినా అవి ఉపయుక్తంగా మారలేదు. వర్షాకాలంలో వీటిలో పారాల్సిన నీళ్లని సమీప పొలాలతోపాటు ఇళ్ల మధ్యకు చేరిన సందర్భాలు జిల్లాలో ఉన్నాయి. ఈ తీరు మారాలంటే ఇప్పటికే గుర్తించిన పనులను ప్రాధాన్యం క్రమంగా చేపట్టాలి. కొత్త పనుల అంచనాకు తగినట్లుగా నిధుల ప్రతిపాదనలను మరోసారి పంపాలి. ఈ వేసవి పూర్తయ్యే లోపల ఉన్న ఈ మూడు నెలలను పనుల ప్రగతికి అనువైన కాలంగా మార్చుకోవాలి. ఇది హుజూరాబాద్ మోడల్ చెరువు నుంచి కిందనున్న పంట పొలాలకు నీళ్లను పారించే చిన్నకాలువ. కొన్నేళ్ల కిందటి నుంచి మరమ్మతు అంటే ఎరుగక ఇలా అధ్వానస్థితికి చేరింది. దీన్ని బాగు చేయాలనే విషయాన్ని మర్చిపోవడంతో కాలువ లోతు మట్టితో పూడుకుపోవడంతోపాటు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి రూపు కోల్పోతోంది. అన్నదాతలు పలుమార్లు విన్నవించుకున్నా.. నిధుల మంజూరు ఊసే లేక ఇబ్బంది తలెత్తుతోంది. కాకతీయ కాలువల ఆధునికీకరణ ప్రక్రియ అటకెక్కింది. ఏడాది పొడవునా పలు జిల్లాలకు నీరందించే వీటిని బాగు చేయడానికి వందలాది కోట్ల రూపాయలు అవసరమని అంచనా వేశారు. సైదాపూర్, చిగురుమామిడి, తిమ్మాపూర్‌ల పరిధిలోనే వందలాది కి.మీ మేర విస్తరించిన కాలువల చెంతన సిమెంట్ పనులే జరగక వ్యవస్థ దెబ్బతింటుంది.

అనధికారిక కోతలు

పెద్దపల్లి : వ్యవసాయానికి ఇస్తున్న 24గంటల విద్యుత్ సరఫరాలో నెల రోజులుగా కోతలు విధిస్తున్నారు. దీంతో రైతులు కరెంట్ మోటార్ల వద్దనే కాపలా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు కరెంట్ వస్తుందో.. ఎప్పుడు కరెంట్ పోతున్నదో తెలియకుండా పోతున్నది. కోతలు విధించిన ఇస్తున్న ఆ కరెంట్‌ను కూడా ఒక షెడ్యూల్ ప్రకారం ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెలరోజుల నుంచి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో అప్పుడే పంటలు ఎండిపోవడం ప్రారంభమయ్యాయి. జిల్లాలో 72,579 వ్యవసాయ బావులు, బోర్ బావులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నది. వీటి కింద 1,00,831 ఎకరాల భూములు సాగవుతున్నాయి. ఇందులో 85 శాతానికి పైగా రైతులు వరి పంటనే సాగు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి, గృహ, పరిశ్రమలకు 24గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నది. అప్పుడప్పుడు మాత్రమే కోతలు విధిస్తున్నది. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరగడంతో పాటు నీటి వనరులు పెరిగాయి. దీంతో వ్యవసాయానికి ఇస్తున్న 24గంటల విద్యుత్ సరఫరాను అనధికారికంగా 12 గంటలకు కుదించింది. గడిచిన వానాకాలం సీజన్‌లో మధ్యమధ్యలో వ్యవసాయానికి 12 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసింది. ఇలా డిసెంబరు నెలాఖరు వరకు విద్యుత్ సరఫరా చేసినప్పటికీ, జనవరి నెల నుంచి పొద్దంతా, రాత్రంతా త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేస్తున్నారు. కరెంట్ సరఫరా ఎప్పుడు చేస్తున్నారో, ఎప్పుడు నిలిపివేస్తున్నారో తెలియని అయోమయస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. వరంగల్‌లోగల ఎన్‌పీడీసీఎల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నుంచి వచ్చే మెస్సేజ్‌లను బట్టి కరెంట్ సరఫరా చేస్తున్నారు. గతంలో విద్యుత్ కోతలు విధించినప్పటికీ, సరఫరాకు సంబంధించి సబ్‌స్టేషన్ల వారీగా నిర్దిష్టమైన వేళలతో ఒక షెడ్యూల్‌ను రూపొందించారు. దాని గురించి ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేశారు. కరెంట్ వచ్చే సమయానికి అరగంట ముందు రైతులు పొలాల వద్దకు చేరుకుని మోటార్లు ఆన్ చేసుకునే వాళ్లు. కానీ ఇప్పుడు ఎప్పుడు కరెంట్ వస్తున్నదో తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారు. రాత్రివేళల్లో పొలాల వద్దకు వెళ్లి కరెంట్ పెట్టేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విషపు పురుగులు ఎక్కడ కాటేస్తాయోనని భయపడుతున్నారు. అనధికారిక కోతల వల్ల ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మాత్రం మార్చిలో పెద్దఎత్తున వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నది. ఇంతకు ముందు 24 గంటల పాటు కరెంట్ సరఫరా చేసినప్పుడు కరెంట్ మోటార్లకు బిగించిన ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించిన రైతులు అవసరం ఉన్నప్పుడు మాత్రమే కరెంట్ పెట్టి పొలాలకు నీళ్లు కట్టారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండాపోయింది. ఒక విధానం అంటూ లేకుండా కరెంట్ సరఫరా చేస్తుండడంతో కొందరు రైతులు మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను బిగిస్తున్నారు. త్రీఫేజ్ కరెంట్ సరఫరా వేళల గురించి రైతులకు సమాధానాలు చెప్పలేక ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది రైతులకు సమాధానాలు చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. లేనట్లయితే రోడ్డెక్కి ధర్నాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

నాడు-నేడు అక్రమాలపై విచారణ

బత్తలపల్లి, : మండలంలోని వేల్పుమడుగు ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనుల్లో అక్రమాలపై అధికారులువిచారణ చేపట్టారు. పాఠశాల కమిటీ ఖాతా నుంచి ఏకంగా సెల్ఫ్ పేరుతో రూ.1.48 లక్షలు డ్రా చేసినట్లు తేలింది. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు సీరియస్ అయినట్లు తెలిసింది. దీంతో ఏఈ రమణయ్య, ఎంఈఓ చాముండేశ్వరి, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి నిఖిత పాఠశాల వద్దకు చేరుకున్నారు. నిధుల డ్రాకు సంబంధించి చెక్కులను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్ఫ్ పేరుతో రూ.1.48 లక్షలు, సీఆర్పీ గోవిందరెడ్డి పేరుమీద రూ.20 వేలు డ్రా చేసినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. పనులు చేసిన వారి పేరుమీద, సామగ్రి కోనుగోలు చేసిన వారి పేరుమీద మాత్రమే చెక్కులు ఇవ్వాల్సి ఉంది. అలాకాకుండా సెల్ఫ్, సీఆర్పీ పేరుతో నిధులు డ్రా చేయడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చినట్లు విచారణ కమిటీ తెలిపింది. నాడు-నేడు పనుల్లో అక్రమ వ్యవహారం బయటపడుతుందని ప్రధానోపాధ్యాయుడు దశమోహన రెడ్డి అప్రమత్తమ య్యారు. నిర్మాణ సామగ్రి తోలించకుండానే బిల్లులు డ్రా చేసినట్లు ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. దీంతో పాఠశాల వద్దకు రూ.లక్షకుపైగా

విలువచేసే కడ్డీలను చేర్చినట్లు పాఠశాల వర్గాల ద్వారా తెలిసింది. కంకర, రాళ్లు, ఇటుకలతో నిధులు డ్రా చేశారు. అప్పటికప్పుడు వాటిని తోలించడం సాధ్యాం కాలేదని తెలుస్తోంది. దీంతో ఆ మొత్తం నిధులకు సమాన విలువతో మొత్తం కడ్డీలను తోలించారని సమాచారం. ఒక సామగ్రి సంబంధించి నగదు డ్రాచేసి, మరొకటి తోలి కప్పిపుచ్చే ప్రయత్నం చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మూడేళ్లుగా మాటలే

అనంతపురం :జిల్లా సర్వజన ఆస్పత్రిలో ప్రసవాలు అధికంగా జరుగుతుంటాయి. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి రోజుకు 20 మందికి పైగా గర్భిణులు ప్రసవం కోసం వస్తుంటారు. సిజేరియన చేయించుకున్నవారు వారం పాటు ఉండాల్సి వస్తుంది. సాధారణ ప్రసవం జరిగినా బాలింతలు రెండుమూడు రోజులు ఉండాల్సి వస్తుంది. కానీ వీరికి సరిపడా పడకలు లేవు. అందుకే రెండు మంచాలను దగ్గరకు జరిపి.. ముగ్గురు బాలింతలకు కేటాయిస్తున్నారు. రద్దీ మరింత ఎక్కువ ఉన్నప్పుడు ఒక్కో మంచంపై ఇద్దరు బాలింతలు ఉంటున్నారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి మాతాశిశు సంరక్షణ విభాగాన్ని (ఎంసీహెచ బ్లాక్) నిర్మించాలని నిర్ణయించారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రతిపాదన ఉంది. టీడీపీ హయాంలో ఎంసీహెచ బ్లాక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎంసీహెచతోపాటు ఇతర విభాగాల బ్లాక్‌ల ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేశారు. జలవనరుల శాఖ, ఆర్ అండ్ బీ కార్యాలయాలను ఖాళీ చేయించి, 8.3 ఎకరాల్లో ఎంసీహెచ, సర్జికల్ బ్లాక్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. జలవనరుల శాఖ కార్యాలయాన్ని ఆగమేఘాలపై ఖాళీ చేయించారు. అక్కడ ఏడాది క్రితం సర్జికల్ బ్లాక్ పనులు మొదలుపెట్టారు. కానీ ఇప్పటికీ గుంతలకే పరిమితమైంది. మరోవైపు ఆర్ అండ్ బీ కార్యాలయాన్ని ఖాళీ చేయించడంలేదు. దీని గురించి ఎవరూ నోరుమెదపడం లేదు. అక్కడే ఎంసీహెచ బ్లాక్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. 'ఆర్ అండ్ బీ కార్యాలయాన్నే ఖాళీ చేయించలేదు.. ఇక పనులు మొదలు పెట్టేది ఎప్పుడు..?' అని జిల్లా ప్రజలు నిట్టూరుస్తున్నారు. తల్లీబిడ్డల కష్టాలు కొనసాగక తప్పదని అర్థమౌతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులలో చిత్తశుద్ధి లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని విమర్శలు వస్తున్నాయి.

సాగునీటికి తంటాలు

విడపనకల్లు: మిరపను సాగు చేసిన రైతులు పెట్టుబడుల కోసం రూ.లక్షలు అప్పు చేశారు. అధిక వర్షాల కారణంగా నల్లి తామర ఆశించింది. దీంతో వేల ఎకరాల్లో పంటను వదిలేశారు. మరి కొందరు పట్టువదలని విక్రమార్కుల్లా మందులు పిచికారీ చేస్తూ చివరి దశకు పంటను తెచ్చారు. ఇప్పటికే ఎకరాకు రూ.2.50 లక్షలు పెట్టుబడి పెట్టి పీకల్లోతు అప్పుల్లో కూరుకు పోయారు. డిసెంబరు చివరి వారంలో పైరు సిగలో కాపు మొదలైంది. దీంతో రైతులకు ఆశలు చిగురించాయి. జనవరిలో కాయలు ఊరి.. రంగు మారుతు న్నాయి. ఈ పరిస్థితిలో మిరప పంటకు నీరు చాలా అవసరం. మరో ఒకటిన్నర నెల జీబీసీకి సాగు నీరు వస్తే దిగుబడి చేతికి వస్తుంది. రైతులు గట్టెక్కే అవకాశం ఉంది. అందుకే మార్చి 15 వరకూ సాగు నీరు ఇవ్వాలని రైతులు విన్నవిస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం రైతులు అమరావతికి వెళ్లి ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాన్ని ఇచ్చి వచ్చారు. మిరప పంటను 5 ఎకరాల్లో సాగు చేశాను. ఇందులో రెండు ఎకరాలు కౌలుకు, మూడు ఎకరాలు సొంత పొలం. నల్లి తామర సోకి మూడు ఎకరాల్లో పంట ఎండి పోయింది. ఉన్న రెండు ఎకరాల పంటను కాపాడుకోవాలంటే కనీసం మార్చి 15 వరకూ సాగు నీరు ఇవ్వాలి. లేక పోతే పూర్తిగా నష్టపోతాం. నాలుగు ఎకరాల్లో మిరప సాగు చేసి, నల్లి తామర దెబ్బకు నష్టపోయాను. దీంతో రైతులకు ఆశలు చిగురించాయి. జనవరిలో కాయలు ఊరి.. రంగు మారుతు న్నాయి. ఈ పరిస్థితిలో మిరప పంటకు నీరు చాలా అవసరం. మరో ఒకటిన్నర నెల జీబీసీకి సాగు నీరు వస్తే దిగుబడి చేతికి వస్తుంది. రైతులు గట్టెక్కే అవకాశం ఉంది. అందుకే మార్చి 15 వరకూ సాగు నీరు ఇవ్వాలనిఆశ వదులుకోలేక వివిధ ప్రాంతాల నుంచి పురుగు మందులను తెచ్చి పంటలను కాపాడు కుంటూ వచ్చాను. ఇప్పటికి ఎకరాకు రూ.2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టాను. ఉన్న కాయలు రంగు మారి దిగుబడి రావాలంటే ప్రభుత్వం కనికరించాలి. మార్చి 15 వరకూ సాగు నీరు ఇచ్చి ఆదుకోవాలి. లేదంటే అప్పుల్లో మునిగిపోతాం. రాష్ట్రానికి వచ్చే సాగు నీటి కోటా పూర్తి అయ్యింది. తుంగభద్ర వద్దే సాగు నీటిని తగ్గించి బంద్ చేశారు. ఫిబ్రవరి వరకు సాగు నీరు ఇవ్వలేము. ఉన్న నీటినే వాడుకోవాలి. అధికారులు పైనుంచి నీటిని అదనంగా తీసుకువస్తే ఫిబ్రవరి 20 వరకూ సాగు నీరు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వారానికి సరిపడే విధంగా 200 క్యూసెక్కులు నీటిని ఇస్తున్నాము.

రాష్ట్ర భాజపా ప్రధాన కార్యదర్శిగా కాసం

- అభినందనలు తెలిపిన జిల్లా నాయకులు

యాదాద్రి ప్రతినిధి, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ ఖాసం వెంకటేశ్వర్లు ని నియమించినందుకు రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ హర్షం వ్యక్తం చేస్తూ, రాజాపేట మండల బిజెపి పార్టీ తరఫున జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల బిజెపి నాయకులు అందరూ అభినందనలు తెలియజేశారు.

బిఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షులుగా కటకం స్వామి

రాజాపేట, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా రాజాపేట మండలం, రఘునాథపురం గ్రామానికి చెందిన కటకం స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిపి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ యువజన అధ్యక్షులు గడ్డమీది రవీందర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, పల్లె సంతోష్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి గెలుపుకై కష్టపడి పని చేస్తానని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలని పిర్యాదు

- వర్కటం జగన్నాథ్ రెడ్డి

మక్తల్, సెప్టెంబరు 25(తీన్మార్ న్యూస్): మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి పై దాడి చేసిన చిట్టెం అనుచరులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు కి వర్కటం జగన్నాథ్ రెడ్డి పిర్యాదు చేశారు. దంపతులు సానుకూలంగా స్పందించిన ఎస్పీ అదేవిధంగా ఇదే అంశంపై డిఎస్పి కె సత్యనారాయణ కూడా వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిఎస్పి, సిఐ, మరియు ఎస్ఐలకు ఫోన్ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు రవీందర్ గౌడ్ కు సన్మానం

ఆలేరు, సెప్టెంబర్ 25(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గం, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డమీది రవీందర్ గౌడ్ ను సోమవారం ఆలేరు బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బిఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు మిట్టపల్లి వీరస్వామి గౌడ్, కొలనుపాక వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు, తోడేటి నరేందర్, జంగా పరశురాములు, పుప్పాల మహేష్, తదితరులు ఉన్నారు.

కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల కష్టాలు తీరేనా?

కాగజ్‌నగర్,:కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపుల విషయం ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఎస్పీఎం నుంచి రావాల్సి ఆస్తిపన్ను సమస్య ఒక కొలిక్కి వచ్చింది. 2014లో మిల్లు మూతబడిన తర్వాత ఎస్పీఎం ఆస్తిపన్ను కట్టలేదు. 2018లో ఎస్పీఎం మిల్లును జేకే యాజమాన్యం టేకోవర్ చేసుకొని పునరుద్ధరణ చేసింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు తమకు ఆస్తిపన్ను రూ.7కోట్ల మేర రావాల్సి ఉందని నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ఆధారంగా జేకే యాజమాన్యం తాము మిల్లును నూతనంగా పునరుద్ధరించామని, పాత బకాయిల కట్టలేమని హైకోర్టును ఆశ్రయించింది. ఇందులో కొంతమేర చెల్లించాలని కోర్టు సూచించటంతో పలు దఫాలుగా చెల్లిస్తామంది. ప్రతిఏటా రూ.87లక్షలు చెల్లించాలని కోర్టు పేర్కొంది. జేకే యాజమాన్యం తమ పరిధిలోకి వచ్చే క్వార్టర్లు, ఇతరత్రా వాటిపై కూడా ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారని జాయింట్ సర్వే చేయాలని నాలుగు నెలల క్రితం కలెక్టర్, మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలను అందజేసింది. దీంతో గత నాలుగు నెలల నుంచి ఎస్పీఎం పరిధిలోకి వచ్చిన క్వార్టర్లు, ఖాళీ స్థలాలు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని కొత్త ఆస్తిపన్ను బిల్లును రివైజ్ చేశారు. దీంతో ఏటా రూ.56 లక్షలు, పాత బకాయిలు రూ.2.53 కోట్లు చెల్లించాలని మున్సిపాలిటీ వారు పేర్కొన్నారు. ఈ మేరకు మిల్లుకు తాజా లెక్కలతో కూడిన నోటీసులను అందజేశారు. ఈ లెక్క ప్రకారం ఎస్పీఎం యాజమా న్యం ఆస్తి పన్ను చెల్లిస్తే కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తీరే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మొత్తం కాంట్రాక్టు కార్మికులు 141మంది పని చేస్తుండగా వీరికి నెల వారీగా

ఒక్కొక్కరికి రూ.12,000 జీతాలు ఇస్తున్నారు. ఇందులో ఈస్ఐ, పీఎఫ్ కోత రూ.1200 కట్ చేస్తున్నారు. కానీ జీతాల్లో కోత విధించిన డబ్బులు గత ఐదేళ్లుగా ఈస్ఐ, పీఎఫ్ కార్పొరేషన్‌లకు అధికారులు చెల్లించటం లేదు. అధికారిక లెక్కల ప్రకారం ఈ బకాయిలు రూ.90 లక్షల మేర ఉన్నాయి. ఈ బకాయిలు చెల్లిస్తేనే ఈస్ఐ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా అత్యవసరముంటే హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించి మెరుగైన వైద్యం పొందే అవకాశం ఉంటుంది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటున్నాం. పెండింగ్ బకాయిల విషయంలో ఉన్నతాధికారులకు పూర్తి స్థాయి నివేదికలను పంపించాం. ఎస్పీఎం ఆస్తి పన్ను సమస్య కూడా కొలిక్కి వచ్చింది. త్వరలోనే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం.

అమ్మఒడిలోకి నగదు రాదేం..?

భువనగిరి : భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్‌కు చెందిన రజితకు జిల్లా కేంద్రాసుపత్రిలో ఆరు నెలల క్రితం ప్రసవమైంది. కేసీఆర్ కిట్‌ను అందజేశారు. నగదు ప్రోత్సాహకం కోసం వివరాలు అందజేసినా ఇప్పటి వరకు ఖాతాలో డబ్బులు జమకాలేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి అయిన బాలింతలకు ప్రభుత్వం అమ్మఒడి పథకం ద్వారా కేసీఆర్ కిట్, నగదును అందిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకొని అక్కడే ప్రసవిస్తే మగబిడ్డకు రూ 12 వేలు, ఆడబిడ్డకు రూ. 13 వేల నగదు అందిస్తున్నారు. జిల్లాలో 2021లో 1776 మందికి బ్యాంకుతో పాటు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర కారణాలతో నగదు అందలేదు. 2022 సంవత్సరంలో కిట్లు అంది అన్ని ధ్రువపత్రాలు అందజేసినా 10,999 మంది నగదు విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. నాలుగు విడతల్లో ప్రభుత్వం ఆర్థిక సాయం గర్భిణులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. గర్భం దాల్చినవారు సంబంధిత ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల వద్ద రిజిస్టర్ చేసుకుని అయిదు నెలల లోపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేసుకోవాలి. గర్భిణులకు మొదటి విడుతగా రూ.3 వేలు ఖాతాలో జమవుతాయి. ఇలా నాలుగు విడుతలుగా ప్రసూతి అయ్యే వరకు మొత్తం నగదు ప్రోత్సాహకం అందజేస్తారు. రెండు కాన్పు లకు మాత్రమే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కిట్, నగదు ప్రోత్సాహకం అందజేస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గతంలో పోల్చితే పెరిగాయి.

నాణ్యత.. మూణ్ణాళ్ల ముచ్చట

సూళ్లూరుపేట :పర్యాటక రంగానికి నూతన శోభ తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులు కుమ్మరిస్తున్నాయి. ఈ నిధులతో చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకపోవడంతో ఏళ్ల తరబడి మన్నికగా ఉండాల్సిన నిర్మాణాలు ప్రారంభానికి ముందే మూణ్ణాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితి పులికాట్ పక్షుల అభయారణ్యం అటకానితిప్పలో నెలకొంది. 2016లో కేంద్రం పులికాట్, నేలపట్టు, అటకానితిప్ప, భీమునివారిపాళెం, వేనాడు, ఇరకం, ఉబ్బలమడుగు(వరదయ్యపాళెం) ప్రాంతాలను కలిపి కోస్టల్ టూరిజం సర్క్యూట్ కిందకు తీసుకొచ్చింది.

అప్పట్లో ఈ ప్రాంతాల అభివృద్ధికి స్వదేశీ దర్శన్ పథకం కింద రూ.21 కోట్ల మేర నిధులు కేటాయించారు. వివిధ పనులకు సంబంధించి టెండర్లు చేపట్టారు. ఇందులో పులికాట్ పరిధిలోని అటకానితిప్ప

వద్ద ఉన్న పర్యావరణ విజ్ఞానకేంద్రంలో హోటల్, బోటు షికారుకు గుంత, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆటవస్తువులు, బల్లలు, చిన్న చిన్న గుడిసెలు(పగోడ) నిర్మించేలా డిజైన్లు చేశారు. ఈ పనులను రూ.93 లక్షలతో చేపట్టారు. పనులు పూర్తయినట్లు దస్త్రాలు చెబుతున్నాయి. ఇవి ప్రారంభం కాక మునుపే కూలిపోతున్నాయి.

కాలేయాన్ని కాపాడుకుందాం..

పండగ సంబరాల కని పల్లెటూర్లు వెళుతూ వెళుతూ నగర ప్రజలు ఒమిక్రాన్ వైరస్‌ను తీసుకువెళ్ళారు. పల్లె నుంచి పండగ ఆనందాలు అనుభవించి జ్ఞాపకాలు మోసుకొచ్చుకుంటూ, వాళ్ళకు వైరస్‌ను వదిలి వచ్చారు. పండుగ సంబరాలు మొదలైన ఈవారం రోజుల్లో వైరస్ బాధితులు జిల్లాల్లో ఎక్కువయ్యారు. ప్రతి ఇంటా తుమ్ములు, దగ్గులు, జ్వరాలే రాజ్యమేలుతున్నాయి. అది వైరస్సో, ఒమిక్రాన్ వైరస్సో అర్థం కాక ప్రజలం ఆర్‌టిపిసిఆర్ టెస్టుల వెంట పరిగెడుతున్నారు. కరోనా అని తేలినా స్వల్ప లక్షణాలుంటే హోమ్ ఐసోలేషన్‌లోనే ఉండి జాగ్రత్తలు పాటించాలి. రెండు మూడు రోజుల్లో తగ్గకుండా శ్వాస పీల్చుకోవడం కష్టం అవుతున్నపుడు లేదా ఆక్సిజన్ శాతం తగ్గుతున్నపుడు వెంటనే హాస్పిటల్‌కు వెళ్ళాలి. పల్స్ ఆక్సీమీటర్‌తో ఆక్జిన్ శాతాన్ని పరీక్షించుకోవాలి. 92-96కు మధ్య రక్తంలో ఆక్సిజన్ శాతం ఉన్నట్లైతే వైద్యులను సంప్రదించాలి. నిమిషానికి 24 సార్ల కంటే ఎక్కువ శ్వాస పీల్చుకుంటున్నట్లైతే వ్యాధిలో సమస్య ఉన్నట్టే. వ్యాధి తీవ్రంగా ఉంటే స్టీరాయిడ్స్ ఇవ్వడం, రెమిడిసీవర్ ఇంజక్షన్లు ఇవ్వడం, ఆక్సిజన్ అందించడం జరుగుతుంది. అక్కడి వరకు తెచ్చుకోకుండా జాగ్రత్తలు పాటిద్దాం... క్షేమంగా ఉందాం! నేను ఈ వారం కాలేయాన్ని అంశంగా తీసుకొని బొమ్మలు తయారు చేశాను. మీకందరికీ కాలేయం గురించిన వివరాలు తెలియజేయాల నుకున్నాను. మానవ శరీర అవయవాలలో కాలేయం ఎంత ప్రధానమైనదో తెలుసా మనందరం ప్రాణప్రదం. అతి ముఖ్యం అని భావించే హృదయం కన్నా ప్రధానం. అత్యంత ప్రాధాన్యం గలిగిన కాలేయం గురించిన వివరాలు తెలుసుకుందాం. ఈ మధ్య కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు కూడా అందుబాటులోకి వచ్చాయి. ప్రమాద తీవ్రతను తగ్గిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల లోనూ వైద్యులు కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు జరపడం ఎంతో ఆనందదాయకమైన విషయం. మానవులలో కాలేయం దయాఫ్రం కిందుగా కుడివైపు ఎగువ పొత్తి కడుపు భాగంలో ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థలో ఒక అనుబంధ అవయం జీర్ణక్రియకు, పెరుగుదలకు కావల్సిన జీవరసాయనాల సంశ్లేషణ వంటి అనేక ముఖ్యమైన పనులను చేస్తుంది. గ్లైకోజన్ నిల్వల నియంత్రణ, హార్మోన్ల ఉత్పత్తిని చేస్తుంది. శరీరంలో హెపాటిక్, ఆర్టరీ, హెపాటిక్ వీన్, హెపాటిక్ పోర్టర్ వీన్ ఉంటాయి. కాలేయం ద్వారా ఉత్పత్తి చేయబడిన పిత్తరసం చిన్నపేగుల్లోకి పంపబడుతుంది. ఇది జీర్ణక్రియకు సహకరిస్తుంది. అత్యంత ప్రధానమైన కాలేయాన్ని నేను చిక్కుడు గింజలతో తయారు చేశాను కుక్కల ఆహారమైన 'పెడిగ్రీ'తో గతంలో ఎన్నో బొమ్మలు చేశాను. ఈరోజు కాలేయాన్ని తయారు చేశాను. ఈ విధంగా రకరకాల బొమ్మలు చేసి కాలేయం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అనుకున్నాను. ఇంతకు ముందు శరీర అంగాల పొడుపు కథల్లో భాగంగా కాలేయం గురించి కూడా పొడుపు కథలు రాసి ప్రచురించాను. కాలేయం గురించి అనేక కవితలు రాశాను. 'మిఠాయిపొట్లం' అనే పొడుపు కథల పుస్తకంలో మానవ దేహంలోని అవయవాల పొడుపుకథలు రాశాను. కాలేయం చెడిపోతే వచ్చే సమస్యలను ముగ్గులుగా వేసి వాటికి మెడికల్ రంగోలి అని పేరు పెట్టాను. కాలేయంలోని రక్తనాళాలలో పెద్ద మొత్తంలో రక్తం నిల్వ చేయబడుతుంది. శరీరంలో అధిక రక్త పరిమాణాలు ఉన్న సమయాలలో విలువైన ప్రముఖమైన రక్త రిజర్వాయర్‌గా పని చేస్తుంది. అదే విధంగా శరీరంలో రక్త పరిమాణం నిల్వలు తగ్గిన సమయంలో అదనపు రక్తాన్ని సరఫరా చేయగలిగిన సామర్థ్యం కలిగి ఉంటుంది. శరీరానికి కావలసిన శోషరసంలో సగభాగం కాలేయంలోనే తయారవుతుంది. కాలేయం గ్లూకోరోనిడేషన్ ద్వారా 'బిల్‌రూబిన్'ను విచ్ఛిన్నం చేస్తుంది. ఇన్సులిన్ మరియు ఇతర హార్మోన్ల విచ్ఛినాన్ని కాలేయమే చేస్తుంది. శరీరంలోని లైపో ప్రోటీన్లలో ఎక్కువ భాగం సంశ్లేషణ చెందుతాయి. కొవ్వులను కరిగించటానికి కావల్సిన బైల్ జ్యూస్‌ను కాలేయం ఉత్పత్తి చేస్తుంది. మా పొలంలో వేసిన వరి పంటలో కొన్ని వరి కంకుల్ని తెచ్చి పిచ్చుకల కోసం గుమ్మానికి కట్టాను. అలాగే కొన్ని వడ్లను కూడా తెచ్చి ఇంటిలో పెట్టుకున్నాను. నేను పండించిన గింజలు ధాన్యాలను నా బొమ్మల్లో ఉప యోగించుకోవాలని నా కోరిక. అలా ఇంట్లో ఉన్న చెట్లే కాకుండా పొలంలో ఉన్న చెట్లు కూడా నా బొమ్మల కోసం తమ జీవితాలను ధారపోస్తున్నాయి. ఈరోజు 'ఆహార ధాన్యాల గిడ్డంగి' అని పిలవబడే కాలేయాన్ని ఆహార ధాన్యాలతో తయారు చేస్తున్నాను.

కవ్విస్తున్న ఉత్తర కొరియా

తూర్పు సముద్రంలో రెండు క్షిపణుల ప్రయోగం

ఈ నెలలో ఆరో ప్రయోగమన్న దక్షిణ కొరియా మిలటరీ

సియోల్: ఆయుధ పరీక్షలను ఉత్తర కొరియా ఆపట్లేదు. వరుస పెట్టి ప్రయోగాలు చేస్తూ పక్క దేశాలను భయపెడుతోంది. ఉద్రిక్తతలను పెంచేలా గురువారం మరోసారి రెండు బాలిస్టిక్ మిసైళ్లను సముద్రంలోకి ప్రయోగించింది. దీంతో ఈ నెలలో ఆ దేశం చేపట్టిన ప్రయోగాల సంఖ్య ఆరుకు చేరుకుందని దక్షిణ కొరియా మిలటరీ వెల్లడించింది. ఉత్తర కొరియాలోని హామ్‌హంగ్ టౌన్ నుంచి ఈ ప్రయోగాలు జరిగాయని, 5 నిమిషాల వ్యవధిలో రెండు మిసైళ్లను వదిలారని తెలిపింది. ఈ ప్రయోగాల వల్ల జపాన్ తీరంలో నౌకలు, విమానాలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని జపాన్ ప్రధాని ఫుమియో కిషిడ తెలిపారు. అమెరికాతో ఆగిపోయిన అణ్వస్త్ర దౌత్య చర్చలు మళ్లీ జరిగేలా, తమపై విధించిన ఆంక్షలను ఎత్తేసేలా ఒత్తిడి పెంచాలనే ఉద్దేశంతో ఉత్తర కొరియా ఇలా ప్రయోగాలు చేస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బైడెన్ సర్కారు ఉత్తర కొరియాతో అణ్వస్త్రాల నిరోధానికి సంబంధించి చర్చలు ప్రారంభించినా.. ఆయుధాలను కిమ్ పూర్తిగా విడిచిపెట్టే వరకూ ఆంక్షలు తొలగించకూడదని భావిస్తోంది. 2016 నుంచి అంతర్జాతీయ ఆంక్షలు కొనసాగుతుండటంతో ఉత్తర కొరియా ప్రధాన ఎగుమతి కార్యకలాపాలు చాలా వరకు ఆగిపోయాయి.

చైనా వైపు మళ్లీ తెరుచుకున్న సరిహద్దులు : కరోనా వల్ల దాదాపు రెండేళ్ల పాటు కఠినమైన లాక్‌డౌన్ పెట్టిన ఉత్తర కొరియా.. సరిహద్దులను క్రమం గా తెరుస్తోంది. చైనా నుంచి సరుకు రవాణాను తిరిగి ప్రారంభించడంతో ఈ విషయం స్పష్టమవుతోంది. గత వారం యాలూ నదిని దాటి ఉత్తర కొరియాకు గూడ్స్ రైలు వచ్చిందని, సరుకును ఖాళీ చేసిందని వాణిజ్య శాటిలైట్ చిత్రాలు చెబుతున్నాయి. అమెరికా ఆంక్షలతో తలకిందులైన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కరోనా వల్ల మరింత దిగజారిందని తాజా పరిణామాల వల్ల తెలుస్తోంది. అయితే దక్షిణ కొరియాలోని ఓ వర్గం మీడియా మాత్రం.. కిమ్ తండ్రి 80వ పుట్టిన రోజు వేడుకలు వచ్చే నెలలో జరగనున్నాయని, ఆ తర్వాత ఏప్రిల్ నెలలో తన తాత 110 పుట్టిన రోజు ఉందని, ఈ వేడుకలకు గాను ప్రజలకు అవసరమైన ఆహారం, ఇతర నిత్యావసరాలను బహుమతిగా అందివ్వడానికి తాత్కాలికంగా సరిహద్దును తెరిచినట్టు చెబుతోంది.

దక్షిణ కొరియా లెక్కల ప్రకారం చైనాతో ఉత్తర కొరియా వాణిజ్యం 2020 దాదాపు 80 శాతం తగ్గింది. 2021లో సరిహద్దులు మూసేయడంతో మళ్లీ 2/3వంతు తగ్గిపోయింది. ఉత్తర కొరియాలో ఇంకా వ్యాక్సినేషన్ మొదలు కాలేదు. సరిహద్దులు తెరిచిన పరిస్థితుల్లో వ్యాక్సినేషన్‌పై ఆ దేశం ఎలా స్పందిస్తుందోనని అనుకుంటున్నారు. సరిహద్దు పట్టణాల్లో డిసిన్‌ఫెక్టెంట్ జోన్లను ఉత్తర కొరియా ఏర్పాటు చేసుకుందని దక్షిణ కొరియా చెబుతోంది.

మరో వివాదంలో వైసీపీ నేత

గుంటూరు, : వైసీపీ నేతలపై విమర్శలు తీవ్రమవుతున్నాయి. కెసినో, అపైన బాలికతో వ్యభిచారం చేయించేంత నీచానికి కూడా అధికార పార్టీ నేతలు పాల్పడుతున్నారు. తాజాగా వెలుగు చూసిన మీడియా కథనం ప్రకారం.. మాజీ మంత్రి, ప్రస్తుత వైసీపీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ రైట్ హ్యాండ్ భూశంకరరావు వ్యభిచారం కేసులో అరెస్ట్ కావడం సంచలనం అవుతోంది. కాసుల కోసం కక్కుర్తి పడి వైసీపీ నేతలు ఎంతకైనా తెగించేస్తారా అంటూ పబ్లిక్ నుంచి పబ్లిక్ గానే వస్తున్న విమర్శలు.అధికార వైసీపీ నేతల దోపిడీ చర్యలపై మరో సంఘటన ఇప్పుడు మీడియాలో బాగా వైరల్ అవుతోంది. బాలికతో వ్యభిచారం చేయించారనే కేసులో గుంటూరులోని అరండల్ పేట పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేశారు. ఆ ఐదుగురు నిందితుల్లో వైసీపీలో ఉన్న ఓ మాజీ మంత్రి ముఖ్య అనుచరుడు కన్నా భూశంకరరావు ఉడడం ఇప్పుడు వార్తల్లోకి వచ్చింది. కరోనా బారిన పడిన తల్లీ కూతురు జీజీహెచ్ లో చేరారు. చికిత్స పొందుతూ తల్లి తనువు చాలించింది. కరోనా పూర్తిగా నయం కావాలంటే నాటు వైద్యం చేయిస్తానని జీజీహెచ్ లో పరిచయమైన ఓ మహిళ బాలిక తండ్రికి మాయమాటలు చెప్పింది. ఆమెను నమ్మిన తండ్రి తన కూతుర్ని ఆ మాయ లేడి వెంట పంపించాడు.కరోనా తగ్గిన తర్వాత ఆ బాలికను ఆ కిలాడీ వ్యభిచారంలోని దింపింది. గుంటూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, కాకినాడ లాంటి చోట్ల వ్యభిచారం చేయించింది. ఈ క్రమంలో విజయవాడలో తప్పించుకున్న ఆ బాలిక పేరేచర్లలో ఉన్న తండ్రి వద్దకు చేరుకుని, మేడికొండూరు పీఎస్లో ఫిర్యాదు చేసింది. బాలిక ఫిర్యాదుతో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు అరండల్ పేటకు కేసును బదిలీ చేశారు. అరండల్ పేట పోలీసుల విచారణలో ఈ వ్యభిచార ముఠాలో 45 మంది హ్యాండ్ ఉన్నట్లు తేలింది. వారిలో వైసీపీ నేత ముఖ్య అనుచరుడు, నిజాంపట్నానికి చెందిన కన్నా భూశంకరరావు, మరికొందరిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.భూశంకరరావు వైసీపీ ఎంపీ మోపిదేవి వెంకట రమణ అనుచరుడే అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. ఎన్ని నేరాలు చేసినా జగన్ రెడ్డి కాపాడతారనే ధైర్యంతోనే వైసీపీ నేతలు అకృత్యాలకు బరితెగిస్తున్నారని నిప్పులు చెరిగారు. 'యథా లీడర్.. తథా కేడర్' అంటూ సీఎం జగన్, మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీ మోపిదేవితో కలిసి భూశంకరరావు ఉన్న ఫొటోను లోకేశ్ తన ట్వీట్ కు జతచేశారుఇప్పటికే కేసినో దందా ఏపీలో హల్‌చల్ చేస్తోంది. తెలుగు ప్రజలకు అస్సలు అవగాహన, అలవాటు లేని కెసినో సంస్కృతిని దిగుమతి చేసి, పండగ పేరుతో కోట్లాది రూపాయలు జనం నుంచి గుంజుకున్నదీ ఆ సర్కార్ లోని మంత్రివర్యుడే అని మీడియా, ప్రతిపక్షం టీడీపీ కోడై కూస్తోంది. అఫ్ కోర్స్..! కెసినో తన రెండున్నర ఎకరాల కే కన్వెన్షన్ లో నిర్వహించినట్లు నిరూపిస్తే.. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానంటూ ఆ ప్రబుద్ధుడు మేకపోతు సవాల్ కూడా చేశారనుకోండి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో కెసినో కంపు మీద కయ్యం బాగా ముదిరిపోతోంది. ఇలాంటి సమయంలో వ్యభిచార-మ్ లాంటి నీచ ప్రవృత్తికీ తెగిస్తుండటం మరింత దారుణం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ నేతలు ఇంకెంత కింది స్థాయికి దిగజారుస్తారో అనే ఆందోళన పలువరి నుంచి వ్యక్తం అవుతోంది. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాలపై ముఖ్య నేత స్పందన ఎలా ఉంటుందనే ప్రశ్న తెర మీదకు వస్తోంది.

అక్రమంగా కెసినో నిర్వహించిన మంత్రి కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని, అసలు కేబినెట్ నుంచే బర్తరఫ్ చేయాలని టీడీపీ నేతలు గవర్నర్ ను డిమాండ్ చేస్తున్నారు. బాలికతో వ్యభిచారం చేయించిన కేసులో అరెస్టయిన భూశంకరరావును టీడీపీ నేతలు ఆరోపిస్తున్నట్లు కాపాడతారో లేక చర్యలు తీసుకుంటారో

గ్రామాల్లో ఆర్థిక కష్టాలు

మెదక్, : గ్రామాల్లో ఆర్థిక కష్టాలు నెలకొన్నాయి. కనీసం బ్లీచింగ్ కొనుగోళ్లకు కూడా రూపాయి లేదు. మూడు నెలల నుంచి పంచాయతీ ఖజానాకు తాళం వేసిన ప్రభుత్వం ఇప్పటికీ అవే ఆంక్షలు కొనసాగిస్తోంది. ఫలితంగా పారిశుద్ధ్యానికి కూడా కష్టాలు నెలకొన్నాయి. మరోవైపు పంచాయతీ సిబ్బంది వేతనాలు ఇంకా ఆలస్యమవుతూనే ఉన్నాయికరోనా వ్యాప్తి నేపథ్యంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి వీధుల్లో రోజువారీగా క్లీనింగ్ చేసి, బ్లీచింగ్ , రసాయనాలను పిచికారీ చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. కొవిడ్ వ్యాప్తి ఉన్న నివాస గృహాల చుట్టూ రోజుకు మూడుసార్లు బ్లీచింగ్ చేయాలంటూ సూచించారు.

కానీ గ్రామాల్లో బ్లీచింగ్ కొనుగోలు చేసేందుకు చిల్లిగవ్వ లేదు. అటు డీపీఓల నుంచి కూడా బ్లీచింగ్ సరఫరా చేయడం లేదు. దీంతో బ్లీచింగ్ ను కొన్నిచోట్ల సర్పంచ్ లు సొంతంగా కొనుగోలు చేసి చల్లుతున్నారు. గత మూడు నెలల నుంచి సొంతంగా డబ్బులు ఖర్చు చేస్తున్నామని, కానీ రూపాయి బిల్లు కూడా ఇవ్వడం లేదని సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలోని 12,751 గ్రామ పంచాయతీలకు సంబంధించి అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ. 1100 కోట్లు పెండింగ్ లో ఉండగా ఈ చెక్కులను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. పల్లె ప్రగతి నిధులు కూడా ఆపేశారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేసినట్లు జీవో ఇచ్చినా.. వాటిని డ్రా చేసుకునేందుకు మాత్రం అవకాశం లేదు. పంచాయతీ ట్రెజరీల్లో పల్లె ప్రగతి నిధి బ్యాలెన్స్ చూపిస్తున్నారు. కానీ చెక్ లు మాత్రం క్యాష్ కావడం లేదు. మిషన్ భగీరథతో పాటుగా ప్రకృతివ నాలు, వైకుంఠధామాలు, హరితహారం వంటి పనుల బిల్లులు కూడా ఆపేశారు. ప్రస్తుతం ట్రాక్టర్ల ఈఎంఐ చెల్లింపులు ఈ నెలలో చెల్లించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం వేతనాలు మినహా ఒక్క రూపాయి విడుదల చేయరాదంటూ స్పష్టంగా సూచిస్తోంది. ఇప్పుడు పంచాయ తీల్లో తీసుకున్న ట్రాక్టర్లకు ఈఎంఐ చెల్లింపులు కష్టంగా మారుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు ఈ చెక్కులు రిటర్న్ కావడంతో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఖాతాలపై ప్రభావం పడుతోంది. ఈసారి కూడా చెక్కులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. కానీ ప్రభుత్వం నుంచి మాత్రం బిల్లులు విడుదల చేసే ఛాన్స్ లేదని అధికారులు చెప్పుతున్నారు.

పంచాయతీల్లో పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధుల జీతాలు కూడా ఆలస్యమవుతున్నాయి. ప్రతినెలా సర్పంచ్ లకు వేతనాలు ఇస్తామని ప్రభుత్వం గతేడాది జీవో జారీ చేసింది. కానీ నెలనెలా వేతనాలు రావడం ఇబ్బందిగానే మారింది. ఈ నెలలో ఇంకా పంచాయతీ కార్మికులకు జీతాలు కూడా జమ కాలేదు.

దళిత బంధు యూనిట్లను వేగవంతంగా గ్రౌండింగ్ చేయండి : కలెక్టర్

కరీంనగర్: హుజూరాబాద్ నియోజకవర్గంలో లబ్ధిదారులకు దళిత బంధు యూనిట్లను వేగవంతంగా గ్రౌండింగ్ చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఆదేశించారు. పాడి పరిశ్రమ యూనిట్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. దళిత బంధు యూనిట్ల గ్రౌండింగ్ కమిటీ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవ ర్గంలో లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న పాడిపరిశ్రమ యూనిట్లకు గ్రామాల వారిగా పాడి గేదెల కొనుగోలుకు కరీంనగర్ డైరీ, విజయ డైరీ ప్రతినిధులు లబ్ధిదారులను ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలకు తీసుకువెళ్లి పాడి గేదెలను కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న ఇతర లాభసాటి యూనిట్లను సెంట్రింగ్, ఫర్టిలైజర్, మెడికల్ షాప్, మినీ సూపర్ మార్కెట్ లకు సంబంధించి ఎస్ బిఐఆర్ సేతి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సమగ్ర శిక్షణ ఇప్పించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు.

మంజూరైన యూనిట్లను లబ్ధిదారులు సొంతంగా నిర్వహించుకోవాలని ఇతరులకు అమ్మితే, యూనిట్లు రద్దు చేస్తామని తెలిపారు. ఇదివరకే లబ్ధిదారులకు గ్రౌండింగ్ చేసిన జెసిబి, హార్వెస్టర్ లు, డీసీఎం వాహనాలకు వెంటనే రిజిస్ట్రేషన్లు చేయాలని మోటార్ వెహికల్ అధికారిని ఆదేశించారు. దళిత బందు యూనిట్లు గ్రౌండింగ్ చేసే సమయంలో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టవద్దని, యూనిట్లు మంజూరు చేస్తామని ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు డిమాండ్ చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

మృత్యువుతో ఆరు నెలల పోరాటం.. చావును గెలిచిన ఫ్రంట్లైన్ వర్కర్

కరోనా మహమ్మారి భయభ్రాంతులకు గురిచేస్తున్న వేళ ఓ ఫ్రంట్ లైన్ వర్కర్ ఎలా వైరస్కు గురయ్యాడు. తను ఎలాంటి కఠినమైన సిచ్యుయేషన్ని ఎదొర్కొన్నాడు. తనకు అందిన సాయం.. మృత్యువుతో పోరాడి ఎలా సర్వైవ్ అయ్యాడో.. ఓ సక్సెస్ఫుల్ స్టోరీ చదివి తెలుసుకుందాం.. అతని పేరు అరుణ్ కుమార్ . దుబాయ్ లో ఓ పేద్ద హాస్పిటల్ లో జాబ్ . అతని సొంత రాష్ట్రం మాత్రం కేరళ. హ్యాపీగా గడిచిపోతున్న అతని జీవితంలోకి కరోనా మహమ్మారి ప్రవేశించింది. ఫ్రంట్ లైన్ వర్కర్‌గా ఉన్న అరుణ్‌కుమార్ అబుదాబిలోని ఒఒఊ హాస్పిటల్ లో ఆపరేటింగ్ థియేటర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. అప్పటికి అతను13 ఏళ్లుగా ఆ ఆస్పత్రిలోనే పనిచేస్తున్నాడు . తన డ్యూటీలో భాగంగానే అరుణ్ కుమార్ కూడా కరోనా అటాక్ అయ్యింది. సెకండ్ వేవ్ టైమ్ .. గత ఏడాది జులైలో అబుదాబిలో కరోనా కరాళ నృత్యం చేస్తోంది. విపరీతమైన కేసులు వస్తున్నాయి. తన డ్యూటీలో తీరికలేకుండా వర్క్ చేస్తున్నాడు. పనిలో తలమునకలై ఉన్న అరుణ్ కుమార్ కి కాస్త నలతగా అనిపించింది. మరో రెండ్రోజులకు జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వచ్చాయి. ఇక తనకు కూడా కరోనా వచ్చిందని భావించి మెడికల్ టెస్ట్ చేయించుకున్నాడు. ఆ టెస్టుల్లో పాజిటివ్ గా తేలింది. అయితే అతను మనో ధైర్యాన్ని కోల్పోలేదు. ఎంతో మందిని ఇదే హాస్పిటల్ నుంచి కోలుకోని సంతోషంగా ఇంటికి వెళ్లడం చూశాడు. అయినా తన ఆరోగ్య పరిస్థితుల రీత్యా ఎక్కడో కాస్త జంకు అనిపించింది. పాజిటివ్ అని తేలిన వెంటనే అరుణ్ తనకు తాను హోం క్వారంటైన్ లో ఉన్నాడు. అయితే తను అనుకున్నంత ఈజీగా హెల్త్ రికవరీ అవుతుందనుకోలేదు. హెల్త్ కండిషన్ రోజు రోజుకూ దెబ్బతింటోంది. వైరస్ ఊపిరితిత్తులను అటాక్ చేసింది. తీవ్రమైన ఇన్ ఫెక్షన్ సోకినట్లు చెకప్ లో తేలింది. శ్వాస తీసుకోవడంలో కాస్త కూడా రిలీఫ్ కనిపించడం లేదు. చాలా ఇబ్బందిగా శ్వాస అందుతోంది. తన పరిస్థితి ఏంటో తనకు అర్థం అవుతోంది. ఇక తనకు చివరి ఘడియలు వచ్చినట్టు భావించాడు. అయినా చివరిదాకా పోరాడాలని నిర్ణయించుకున్నాడు. వెంటనే తను పనిచేస్తున్న హాస్పిటల్ లోనే అడ్మిట్ అయ్యాడు. అతని పరిస్థితి గమనించిన డాక్టర్లు కృత్రిమ ఊపిరితిత్తుల (ECMO యంత్రం) సహాయం అందించారు. దాంతో కాస్త ఫ్రీగానే ఊపిరి పీల్చుకుంటున్నాడు. అయితే ఆతర్వాత చాలా కాంప్లికేషన్స్ తలెత్తాయి. అతను గుండె ఆగిపోవడంతో సహా.. అనేక అడ్డంకులను ఎదురయ్యాయి. ట్రాకియోస్టోమీ, బ్రోంకోస్కోపీ కూడా చేశారు. అతని చికిత్సకు ఎఖూ హెల్త్ కేర్ అనే సంస్థ సపోర్ట్ గా నిలిచింది. వైద్యానికి కావాల్సిన ఫండ్ ని సమకూర్చింది. వారు అతనికి దాదాపు రూ.50 లక్షల దాకా ఆర్థిక సహాయం అందించారు. అరుణ్ కృత్రిమ ఊపిరితిత్తుల సహాయంతో 118 రోజుల పాటు హాస్పిటల్ లో ట్రీట్ మెంట్ తీసుకున్నాడు. కరోనా సోకి మృత్యువు చివరి అంచులదాకా వెళ్లిన అతను అద్భుతంగా కోలుకున్నాడు. తన కుటుంబం, స్నేహితులను కలవడానికి కేరళలోని తన సొంతింటికి రావడానికి రెడీ అయ్యాడు. డిశ్చార్జి రోజు అబుదాబిలోని బుర్జీల్ హాస్పిటల్‌లో ఒక పెద్ద కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ తో పనిచేసే సహచర మిత్రులు అంతా కలిసి కొంత మొత్తం జమచేశారు. వారి నుండి టోకెన్‌గా అతనికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా అరుణ్ భార్యకు ఉద్యోగం ఇస్తామని ఆ హాస్పిటల్ తెలిపింది. అతని పిల్లల చదువు కోసం అయ్యే ఖర్చు మొత్తం తామే భరిస్తామని ఓ హెల్త్ కేర్ గ్రూప్ ముందుకొచ్చింది. ఇక అరుణ్ కష్టాలన్నీ తీరినట్టే.. అయితే.. అతని జీవితం కోసం జరిగిన ఈ తీవ్రమైన పోరాటంలో.. తనకు ఏం జరిగిందనే విషయాలు చాలా గుర్తు లేవు అంటున్నాడు అరుణ్ మృత్యువు కోరల నుంచి తప్పించుకున్నానని మాత్రం తెలుసు, నా కుటుంబ, దోస్తులు, వందలాది మంది ప్రార్థనల కారణంగా.. ఎంతోమంది దాతల సాయం కారణంగా నేనీ రోజు జీవించి ఉన్నాను అంటూ కన్నీరు పెట్టాడు. అయితే.. మిన్నల్ మురళి స్టార్ టోవినో థామస్ బుర్జీల్ హాస్పిటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "నా లేటెస్ట్ హిట్ 'మిన్నల్ మురళి'లో సూపర్ హీరో పాత్ర పోషించినా.. నిజ జీవితంలో మాత్రం అరుణ్ లాంటి వాళ్లే సూపర్ హీరోలు అని కొనియాడారు. అరుణ్ లాంటి వ్యక్తికి సాయం అందించడం, అతడిని అన్ని రకాల ఆదుకోవడం చూస్తుంటే సమాజంలో ఇంకా మానవత్వం బతికే ఉందని స్పష్టమవుతోంది.

రెవెన్యూ సమస్యలు, ధరణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

- అదనపు కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రజా ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలు, ధరణి దరఖాస్తులు,తదితర వాటికి సంబంధిత రెవెన్యూ అధికారులు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాల యాన్ని అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ధరణి పోర్టల్‌లోని దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. కుల,ఆదాయ, నివాస, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరులో జాప్యం చేయకుండా చూడాలని సంబంధిత తహశీల్దార్ కు సూచించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
SS Printers, (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**